ప్రజాశక్తి

గురువారం 4 డిసెంబర్ 2025   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ!

పట్టణాల్లో పలు గ్రామాలు విలీనం - కొత్త పంచాయతీల ఏర్పాటుకు కసరత్తు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూలు విడుదల చేసేలోగా మునిసిపాలిటీల్లో గ్రామాల విలీనం, పంచాయతీల్లో మార్పులు, కొత్త పంచాయతీల ప్రకటనకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యేలు అధికారులపై వత్తిడి తెచ్చి రాజకీయంగా తమకు అనుకూల పరిస్థితులు కల్పించేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ప్రస్తుతం ఒకే పంచాయతీ పరిధిలో ఐదు వేల మంది జనాభా కన్నా ఎక్కువ మంది ఉంటే సంబంధిత గ్రామానికి అనుకుని ఉన్న శివారు గ్రామాల్లో వెయ్యిమంది కంటే ఎక్కువ మంది జనాభా ఉంటే ఆ గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించాలన్న వత్తిడి కూడా వస్తోంది. తద్వారా గ్రామ పంచాయతీల సంఖ్య పెరగనుంది.

ఇప్పటికే కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వుల జారీ చేసింది. జీవో 97 ద్వారా కొత్త పంచాయతీల ప్రకటనకు జిల్లా కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. 500 మంది జనాభా ఉన్న తండాలను పంచాయతీలుగా ప్రకటించాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలో 18 మండలాల పరిధిలో 257 గ్రామ పంచాయతీలుగా ఉండగా ప్రస్తుతం కొత్త పంచాయతీలు మరో 20 వరకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. మునిసిపాలిటీలకు చేరువగా ఉన్న పంచాయతీలను పట్టణాల్లో విలీనం చేసేందుకు కూడా 20 పంచాయతీలు తగ్గనున్నాయి. మరోవైపు గ్రామాలను మునిసిపాలిటీలలో విలీనం చేసి ఆయా మునిసిపాలిటీల స్థాయిని పెంచి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఇందుకోసం గ్రామాలను పట్టణాల్లో విలీనం చేసే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. గుంటూరు నగర పాలక సంస్థలో 11 గ్రామాలను విలీనం చేయాలని పంచాయతీల తీర్మానాలను ఆయా గ్రామాల నుంచి జిల్లా పంచాయతీ అధికారికి చేరాయి. సత్తెనపల్లి మునిసిపాలిటీ లో మూడు గ్రామాలను కలిపేందుకు అధికారులు ప్రణాళిక తయారు చేశారు. కొత్తగా నగర పంచాయతీల ఏర్పాటుకు ప్రస్తుతం ఉన్న నియోజకవర్గ కేంద్రాలకు సమీపంలోని గ్రామాలను కలిపాలని యోచిస్తున్నారు.

గత ప్రభుత్వంలో దాచేపల్లి, గురజాల కేంద్రాలుగా నగర పంచాయతీలు ఆవిర్భవించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇంకా తాడికొండ, బౌద్ధారామం అమరావతి నగర పంచాయతీలుగా చేయాలన్న ఆలోచన చేసిన ఈ రెండు గ్రామాలు ప్రస్తుతం రాజధాని పరిధిలో ఉండటం వల్ల ఈ రెండు మెగా కార్పొరేషన్ పరిధిలోకి వెళ్లనున్నాయని తెలిసింది. గత ప్రభుత్వంలో గ్రామాల విలీనంపై వివాదాలు ఏర్పడటంతో నర్సరావుపేట, పొన్నూరు, బాపట్ల మునిసిపాలిటీలకు, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలో ఈసారి అన్ని మునిసిపాలిటీలకు గ్రామాల

▶ 2లో

స్క్రబ్ టైఫస్ ప్రాణాంతకమైన వ్యాధి కాదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.రవి

ఒకరకమైన పురుగు కుట్టడం ద్వారా వచ్చే స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రాణాంతకమైంది కాదని, డాక్సి సైక్లిన్ అనే టాబ్లెట్ వేసుకుంటే వెంటనే తగ్గుతుందని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి అన్నారు. నరసరావుపేటలోని తన కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడిన ఆయన జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధితో ఇద్దరు మృతి చెందడంపై వివరణిచ్చారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు 11 కేసులు నమోదయ్యాయని, ఇది అంటు వ్యాధి కాదని తెలిపారు. ఈ పురుగు నల్లిని పోలి ఉంటుందని, జ్వరం, ఒళ్లు నొప్పులు, కడుపు నొపి ఈ వ్యాధి ప్రధాన లక్షణాలని, జ్వరం 4-5 రోజులకు మించి ఉంటే వైద్యులను సంప్రదించాలని వివరించారు. రాజుపాలెం ఆర్ఆర్ కాలనికి చెందిన నాగమ్మకు గతనెల 8న జ్వరం వచ్చిందని, 14న గుంటూరు జిజిహెచ్‌కు పంపించామని, నివేదికలు వచ్చేలోపు ఆమె గతనెల 16న మృతి చెందారని తెలిపారు. రుద్రవరానికి చెందిన జ్యోతికి కూడా ఇదే రకం వ్యాధి లక్షణాలున్నట్లు తేలిందని, మంగళగిరి ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ ఈ నెల 1న మృతి చెందారని చెప్పారు. మృతులిద్దరి పూర్తిస్థాయి వైద్య నివేదికలు వచ్చాక వివరాలు వెల్లడిస్తామన్నారు. వ్యవసాయ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పనిచేసేటప్పుడు పురుగులు కుట్టినట్లు అనిపిస్తే అజాగ్రత్తగా ఉండకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పి.నారాయణ, పక్కన ఎమ్మెల్యేలు, గుంటూరు, పల్నాడు కలెక్టర్లు

రాజధానిలో ఆర్థిక కార్యకలాపాలు పెంచుతాం

అధికారులతో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ చెప్పారు. అధికారులతో గుంటూరు కలెక్టరేట్‌లో ఆయన బుధవారం సమీక్షించారు. గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లు తమీమ్ అన్సారియా, కృతికా శుక్లా, తాడికొండ, పెదకూరపాడు ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, భాష్యం ప్రవీణ్ హాజరయ్యారు. రాజధానికి రెండోదశ భూ సమీకరణపై చర్చించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో అనేక సంస్థలకు స్థలాలను కేటాయించామన్నారు. రైతుల భూమికి విలువ పెరగాలని, అందుకు ఆర్థిక కార్యకలాపాలు పెరగాలని అన్నారు. రాజధాని ప్రాంతంలో 2500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలని, అంతర్జాతీయ స్థాయి క్రీడానగరం అభివృద్ధి కావాలని, తద్వారా ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని చెప్పారు. ఈ విషయాలు పట్ల సిఆర్‌డిఎ కమిషనర్, అదనపు కమిషనర్, కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో చర్చించామన్నారు. భూ సేకరణలో సమస్యలను

▶ 2లో

దీక్షకు మద్దతుగా మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి

రైల్వే లోకో రన్నింగ్ స్టాప్ దీక్షలు - సిపిఎం మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ పిలుపుమేరకు గుంటూరు రైల్వే స్టేషన్ ఆవరణలో జరుగుతున్న 48 గంటల దీక్షలకు సిపిఎం మద్దతు తెలిపింది. దీక్ష శిబిరాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వై.నేతాజీ సందర్శించి మాట్లాడారు. లోకో రన్నింగ్ స్టాఫ్‌కు తగినంత విశ్రాంతి సమయం ఇవ్వాలని, అవిశ్రాంతంగా పనిచేయడం వల్ల ఉద్యోగుల ఆరోగ్యం దెబ్బ తినడంతో పాటు పలు ప్రమాదాలకూ కారణమవుతోందని అన్నారు. భారీ సంఖ్యలో ఉద్యోగుల ఖాళీలున్నా భర్తీ చేయకపోవడం వల్ల ఉన్న ఉద్యోగులు ప్రతిరోజూ నైట్ డ్యూటీలు చేయాల్సి వస్తోందని, ఇది రైల్వే నిబంధనలకు కూడా విరుద్ధమని తెలిపారు. ఉద్యోగుల ప్రయోజనాలే కాకుండా ప్రయాణికుల భద్రత కూడా దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తగు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. చట్టబద్ధంగా ఉన్న ఎనిమిది గంటల పని దినాన్ని మార్చి రోజుకు 13 గంటల వరకు పని చేయించుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను గత నెలలో అమలులోకి తెచ్చిందని, దీనివల్ల పని గంటలు మరింత పెరిగి విశ్రాంతి సమయం కుదించబడుతుందని, ఇది అనేక దుష్పరిణామాలకు దారితీస్తుందని

▶ 2లో

అమెరికా దంపతులకు పల్నాడు చిన్నారి దత్తత

ధ్రువపత్రాలిచ్చిన కలెక్టర్ - 2 లో

అలరించిన గిరిజన విద్యార్థుల నృత్యాలు

ఉద్భవ్-2025 వేడుకల్లో భాగంగా పలు రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు వారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను చాటుతు వారి ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన గిరిజన నృత్యాలను ప్రదర్శించారు. ఫలితాలను న్యాయనిర్ణేతలు ప్రకటించి ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పట్టణ సమీపంలో చెత్త తగులబెడుతున్న మున్సిపాలిటీ సిబ్బంది

వ్యర్థాలకు నిప్పు పెట్టిస్తూ.. ప్రజారోగ్యానికి ముప్పు తెస్తూ..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్లాస్టిక్ వినియోగంతో ప్రజారోగ్యానికి ముప్పని, తీవ్ర అనారోగ్యమని, దీని వినియోగం నిషేధించాలని అధికారులు ప్రచారం చేస్తుంటారు. అయితే వాటిని వారే దహనం చేయిస్తూ ప్రజల ఆరోగ్యానికి చేటు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలకు తోడు మద్యం, చికెన్ దుకాణాలు, హోటళ్ల నుండి నిత్యం టన్నుల్లోనే ప్లాస్టిక్ వ్యర్థాలు పోగవుతున్నాయి. ఇవన్నీ డంపింగ్ యార్డుల్లా రోడ్డు పక్కకు చేరుతుండగా వాటినీ దహనం చేయిస్తున్నారు. తద్వారా విషపు వాయువులు వాతావరణంలో కలుస్తున్నాయి. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల్లో తడి చెత్త ద్వారా ఎరువులను ఉత్పత్తి చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న అధికారులు పొడి చెత్తను ఏం చేస్తున్నారనేది ప్రశ్నార్థకమైంది. పొడి చెత్తలో అత్యధిక శాతం ప్లాస్టిక్ వ్యర్థాలేనని, వాటిని తగులబెట్టి చేతులు దులిపేసుకుంటున్నారనే విమర్శలున్నాయి. మరోవైపు ప్లాస్టిక్ వినియోగంపై ఆంక్షలున్నా వినియోగం మాత్రం తగ్గలేదు.

వైఎస్ ఎంపిపిపై అవిశ్వాస తీర్మాన సమావేశానికి ఎంపిటిసిలు గైర్హాజరు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండల ఉపాధ్యక్షులు షేక్ ఆఫ్రీనా సుల్తానాపై అవిశ్వాసం పెట్టాలని ఆర్‌డిఒ శ్రీనివాసరావుకు ఎంపిసిటిసిలు నోటీసు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం అవిశ్వాస ప్రతిపాదనపై మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీఓ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొత్తం 14 మంది ఎంపిటిసిలు ఉండగా సమావేశానికి ఉదయం 11 గంటల నుండి మధ్యానం 12 గంటల ఎవరూ హాజరు కాకపోవడం సమావేశం నిర్వహించలేదు.

సాగర్‌కు తగ్గిన నీటి ప్రవాహం

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు బుధవారం శ్రీశైలం ప్రాజెక్టు నీటి విడుదల తగ్గింది. సాగర్ ప్రాజెక్టు నుండి దిగువ ఉన్న ప్రాజెక్టులకు 42199 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కుడి కాల్వకు 9019 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 5226, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 26754, ఎస్ఎల్‌బిసికి 1200 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ నీటిమట్టం 579.70 అడుగుల వద్ద ఉండగా ఇది 282.14 టీఎంసీలకు సమానం. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ఇది 312.0450 టీఎంసీలకు సమానం.

బావమరిదిపై బీరు బాటిల్‌తో దాడి

ప్రజాశక్తి - మాచర్ల : బావా బామ్మర్దుల మధ్య మాటామాటా పెరిగి జరిగిన ఘర్షణలో బామ్మర్దిని బావ బీరు బాటిల్‌తో పొడిచాడు. స్థానిక ఎర్రగడ్డ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ వాంకటావత్ రాజా నాయక్ ఆంజనేయ స్వామి మాల వేసుకున్నాడు. ఈ సందర్భంగా చెల్లెలు భర్తను వారి బంధువులను కూడా ఇంటికి పిలిచాడు. తెలంగాణ గద్వాల్ ప్రాంతానికి చెందిన బత్తుల దినేష్ రాజా నాయక్ చెల్లెల్ని ప్రేమ వివాహం చేసుకున్నాడు. పెళ్లి సమయంలో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణలు జరిగాయి. తరువాత వాళ్ళ వీరికి దూరంగా ఉంటున్నారు. రాజా నాయక్ మాల ధారణ సందర్భంగా వారిని పిలిచాడు. రాజా నాయక్ అతని బావ దినేష్‌ను, బంధువును బస్సు ఎక్కించేందుకు ఇంటి దగ్గర నుంచి బయలుదేరారు. మార్గమధ్యంలో స్థానిక రింగ్ రోడ్ సెంటర్ ప్రశాంతి రెస్టారెంట్ సమీపంలో బావా బామ్మర్ది మధ్య మాట పెరిగి ఘర్షణ జరిగింది. రాజా నాయక్‌పై దినేష్ బీరు సీసాతో దాడి చేయగా ముఖంపై తీవ్ర గాయమైంది. క్షతగాత్రుని 108 ద్వారా మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దినేష్ హైదరాబాదులో టిప్పర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు.పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

అమెరికా దంపతులకు పల్నాడు చిన్నారి దత్తత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తల్లిదండ్రులు వదిలివేయడంతో జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో ఉన్న రెండేళ్ల అమర ప్రగతిని బాలికను అమెరికా దంపతులు దత్తత తీసుకున్నారు. ఈ మేరకు వారికి ధ్రువపత్రాలను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల బుధవారం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో అందించారు. ఈ సందర్భంగా ఆ దంపతులతో కలెక్టర్ సమావేశమై దత్తత తీసుకునేందుకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి ఆర్థిక పరిస్థితి, పిల్లల అవసరం తదితర అంశాలను పరిశీలించి దత్తత ధ్రువపత్రం జారీ చేశారు. బాలికకు 21 ఏళ్ల వయసు వచ్చే వరకూ తన సంరక్షణను పర్యవేక్షిస్తామన్నారు. మొదటి ఏడాది ప్రతివారం బాలిక పెంపకంపై సమీక్ష ఉంటుందన్నారు. అనంతరం మూడేళ్ల పాటు నెలకు ఒకసారి, ఆ తర్వాత ఏడాదికి ఒకసారి సమీక్ష చేస్తామన్నారు. వీరితో గతనెల 4న ఆన్‌లైన్ ద్వారా చర్చించారు. పాపకు సంబంధించిన విషయాలు చర్చించి మున్సిపల్ కమిషనర్ ద్వారా పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని పొంది పాప అమెరికా వెళ్లేందుకు పాస్‌పోర్ట్ సిద్ధం చేసి దత్తత తల్లిదండ్రులకు అప్పగించారు. ఎవరైనా అవగాహన లేమితో పిల్లలను కని చెత్త కుప్పల్లో పడేయొద్దని, అవసరమైతే నరసరావుపేట ఎన్‌జిఒ కాలనీలోని దత్తత సంస్థకు అప్పగిస్తే ఆ పిల్లలను దత్తత సంస్థ సంరక్షించి పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చేందుకు వీలుంటుందని కలెక్టర్ చెప్పారు. అవసరమైతే 8309048218, 8977377273 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళాభివృద్ధి-శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారి ఎం.ఉమాదేవి, దత్తత మేనేజర్ ఎం.కుమారి, డిసిపిఒ శౌరిరాజు, మిషన్ వాత్సల్య కో-ఆర్డినేటర్ సంతోష్ కుమారి, ఇఒ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

చిన్నారిని అమెరికా దంపతులకు అప్పగిస్తున్న కలెక్టర్

సాగులో పంచ సూత్రాలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రైతులు వ్యవసాయం లాభసాటికి పంచ సూత్రాలు పాటించాలని ప్రత్తిపాడు, గుంటూరు రూరల్ వ్యవసాయ అధికారులు బి.కిషోర్, షేక్.సుగుణ బేగం సూచించారు. ప్రత్తిపాడులో, గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామంలో బుధవారం నిర్వహించిన రైతన్నా మీకోసం వారోత్సవాల్లో భాగంగా రైతులతో సమావేశమయ్యారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అంశాలపై వివరించారు. వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై రైతులతో చర్చించారు. రబీలో సాగుచేసే పెసర, మినుము,సెనగ పంటల్లో యాజమాన్య చర్యలను వివరించారు. టార్పాలిన్, సిర్పాలీన్ పట్టాలు కావాలని గుంటూరు రూరల్ మండల స్పెషల్ ఆఫీసర్ వజ్రశ్రీని జొన్నలగడ్డ గ్రామ రైతులు కోరారు. రోటవేటర్లు, తైవాన్స్ స్ప్రేయర్లు ఇప్పించాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ చేశారు. జొన్నలగడ్డ గ్రామ సర్పంచ్ మబ్బు శిరీష, ఉపసర్పంచ్ ఎన్.శ్రీనివాసరావు ఎడిఎ ఎన్.మోహన్‌రావు, డిహెచ్‌ఎ రవీంద్ర బాబు, సైంటిస్ట్ రాజా మణి పాల్గొన్నారు.

ఉద్యమాల్లో పాల్గొనే వారిని ఇబ్బంది పెడితే సహించం : వైసిపి

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రజా ఉద్యమాల్లో పాల్గొనేవారు ఎవరూ భయపడవద్దని, నాయకులను కార్యకర్తలను ప్రభుత్వం ఇబ్బంది పెడితే సహించేది లేదని వైసిపి మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటీకరించే విధానాలను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ వైసిపి కార్యకర్తలు తాడేపల్లి పట్టణంలో సేకరించిన పత్రాలను వివిధ వార్డుల్లోని కార్యకర్తలు బుధవారం ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వేమారెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్యం, విద్యను బలోపేతం చేసేందుకు మెడికల్ కాలేజీలు, పాఠశాలలను నిర్మిస్తుంటే, వాటిని తన అనుయాయులకు లాభం చేకూర్చేందుకు ప్రస్తుత సిఎం చంద్రబాబు పథకం పన్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసి, నారాయణ వంటి కార్పొరేట్ పాఠశాలలకు ప్రోత్సహిస్తోందని అన్నారు. వైసిపి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం పతనం ప్రారంభమైందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.డి గోరేబాబు, ముదిగొండ ప్రకాష్, ఈదులమూడి డేవిడ్‌రాజు, గంగాధరరావు, జీలగ గాలయ్య, వేల్పుల ఎలీషా. ఎస్‌కె.సర్దార్. విజయశ్రీ. స్నేహనంద్య, తాడేపల్లి పట్టణ 23వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు, శ్రేణులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డి.వేమారెడ్డి

రాజధానిలో ఆర్థిక కార్యకలాపాలు పెంచుతాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించినట్లు తెలిపారు. త్రీ మెన్ కమిటీ సూచనల మేరకు చర్యలు చేపట్టాలన్నామని తెలిపారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు సంబంధిత అధికారులను నియమించాలని కోరామని, మొదటి విడత ల్యాండ్ పూలింగ్‌లో జరీబు భూములు గ్రామ కంఠాలు, వాస్తు మేరకు ప్లాట్‌లు లేకపోవడం వంటి సమస్యలు తలెత్తాయని, వాటిని అధిగమించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించామని వివరించారు. గతంలో పొరపాట్లు జరిగి ఉంటే వాటిని సరి చేయాలన్నామన్నారు. ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ ఏడు గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చించామని, శుక్రవారం నుండి గ్రామస్థాయిలో కార్యాలయాలు పనిచేస్తాయని చెప్పారు.

పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ!

(మొదటి పేజీ తరువాయి)

విలీనంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు పంచాయతీ అధికారులను ప్రజా ప్రతినిధులు మానసికంగా సిద్ధం చేస్తున్నారు. నరసరావుపేట, పొన్నూరు, తెనాలి మునిసిపాలిటీల్లో గ్రామాలను విలీనం చేసే ప్రక్రియ మరోసారి తెరపైకి వచ్చింది. ఏయే గ్రామాలను సంబంధిత మునిసిపాలిటీల్లో విలీనం చేసేకుందుకు కూడా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఏయే పంచాయతీలలో మార్పులు చేయాలి..?ఏయే పంచాయతీలను మునిసిపాలిటీలో విలీనం చేయాలి? అనే అంశంపై ఎంపిడివోలు 10 రోజుల్లో సమాచారం పంపాలని కోరినట్టు జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్ చెప్పారు.

రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ దీక్షలు - సిపిఎం మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యలను ఉద్యోగులంతా ప్రతిఘటించాలని, అన్ని కార్మిక, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు ప్రజాతంత్ర వాదులంతా ఉద్యోగులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. దీక్షలకు మద్దతు ప్రకటించిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు బి.లక్ష్మణరావు, కె.నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు ఉన్నారు.

కారుతో ఢీకొట్టి ఇద్దరు మహిళల్ని చంపిన కేసులో

ఇద్దరికి పదేళ్లు, ఒకరికి మూడేళ్ల జైలు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

కారుతో ఢీకొట్టి ఇద్దరు మహిళల మృతికి కారణమైన కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు, ఒకరికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ గుంటూరు 5వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి కె.నీలిమ బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామానికి చెందిన పసుపులేటి చినబాపయ్య, మరికొంతమంది వారి తాతల కాలం నుండి బీ ఫారాలు కలిగిన స్థలంలో ఇళ్లేసుకుని జీవిస్తున్నారు. పసుపులేటి చినబాపయ్యకు బాబాయి అయిన చలపతిరావుకు కూడా సమీపంలోనే రెండు సెంట్ల స్థలం ఉంది. ఆ పక్కనే పసుపులేటి నాగుల్ మీరాకు 7 సెంట్ల స్థలం ఉంది. ఈ రెండింటికి మధ్య చిన్న వాగులో నుండి నీరు స్థలాలకు వెనకవైపున ఉన్న చెరువులోకి వెళుతుంది. అదే గ్రామానికి చెందిన ఆలూరి బ్రహ్మయ్య ఎకరానికిపైగా విస్తీర్ణంలో షెడ్డును వేసి దాన్ని అద్దెకిచ్చాడు. ఈ క్రమంలో షెడ్డుకు వెళ్లడానికి దారి కోసం చలపతిరావు, మీరావలి స్థలాల మధ్య ఉన్న వాగును మట్టితో పూడ్చించాడు. ఈ క్రమంలోనే చలపతిరావు స్థలంలోనూ మట్టిన పోయించి దారిగా మార్చాడు. దీంతో వివాదం తలెత్తి 2019 ఏప్రిల్ 5న సాయంత్రం ఘర్షణకు దారితీసింది. చినబాపయ్యతోపాటు వారి బంధువులను ఆలూరి సుధాకర్, ఆలూరి విజయబాబు అలియాస్ అజయ్, ఆలూరి బ్రహ్మయ్య, యర్రమాసు శ్రీనివాసరావు, ఆలూరి వెంకటేశ్వర్లు, ఆలూరి ఆదినారాయణ దాడి చేశారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ట్రాక్టర్‌లో ఎక్కిస్తుండగా ఆలూరి సుధాకర్ కారుతో వచ్చి చినబాయ్య తల్లి పసుపులేటి మహాలక్ష్మి, భార్య పసుపులేటి వీరకుమారిని ఢీకొట్టాడు. అదేకారులో యర్రమాసు శ్రీనివాసరావు, ఆలూరి అజయ్ కూడా ఉన్నారు. అనంతరం తీవ్రంగా రక్తం కారుతున్న మహిళలిద్దర్నీ గుంటూరులోని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు తరలించారు. కొద్దిసేపటికి మహాలక్ష్మి మృతి చెందగా, వీరకుమారిని మెరుగైన వైద్యం కోసం గుంటూరులోనే ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. 10 రోజుల తర్వాత ఈమెకూడా మరణించారు. దీనిపై చినబాపయ్య ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం నివేదికను సిఐలు ఎన్.శ్రీధర్‌బాబు, టి.విజయకృష్ణ కోర్టులో దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో ఆలూరి సుధాకర్, యర్రమాసు శ్రీనివాసరావుకు పదేళ్ల జైలు, రూ.10 వేల చొప్పున జరిమాన, ఆలూరి అజయ్‌కు మూడేళ్ల జైలు, రూ.3 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరుపున టి.దుర్గాప్రసాద్ వాదనలు వినిపించారు. సాక్షులను కానిస్టేబుల్ శ్రీనివాస నాయక్ కోర్టులో ప్రవేశపెట్టారు.

మహారాజశ్రీ అద్దంకి అడిషనల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో

M.C No:6/2021

Between

1. గంగినేని నాగ లీలాలక్ష్మి (Died)
2. గంగినేని భవ్యశ్రీ
3. గంగినేని కార్తీక్ పిటిషనర్లు 2,3 మైనర్లు అయినందున రిప్రజెంటెడ్ బై నెక్ట్స్ ఫ్రెండ్ గార్డియన్ మెటర్నల్ గ్రాండ్ మదర్ 4వ పిటిషనర్
4. కూనంనేని వెంకటరత్నం ..... పిటిషనర్లు

Vs

గంగినేని శ్రీను ....రెస్పాండెంటు

నోటీసు

To

గంగినేని శ్రీను S/o లేటు యోగయ్య, సాఫ్ట్ వేర్ ఇంజినీర్, కమ్మవారిపాలెం గ్రామం, నూజెండ్ల మండలం, పల్నాడు జిల్లా, వినుకొండ D.M.C

పై నంబరు కేసులో మీమైనరు సంతానం 2,3 పిటిషనర్లు మెయింటినెన్స్ నిమిత్తం 4 వ పిటిషనరు గార్డియన్‌గా వ్యవహరించుచూ మీపైదాఖలు చేయబడిన పిటిషనులో రెస్పాండెంటుగా చూపబడిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిన తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు నోటీసు జారీ నిమిత్తం తేది 23-13-2025కు వాయిదా వేసి మీకు నోటీసు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం 10.30 ని:లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలసినది. లేనియెడల మీపరోక్షమున పై కేసును శ్రీకోర్టు వారు విచారించి తీర్మానించుదరని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి **ఇట్లు**
03-12-2025 **పంచాగ్నుల ఉదయభాస్కర్**
పిటిషనర్ల తరపు అడ్వకేట్
అద్దంకి, బాపట్ల జిల్లా.
సెల్‌నెం : **9948788290**

ప్రకటన

యడ్లవల్లి సీతామహాలక్ష్మి అనే నేను గతంలో నా అవసరాల రీత్యా కొందరి వద్ద డబ్బులు తీసుకొన్ని వారికి ప్రామసం నోట్లు మరియు చెక్కులను సీరియలె నెంబర్ 000130 నుండి 000150 వరకు యిచ్చియున్నాను. నేను కొన్ని కారణాల రీత్యా నా ఖాతాను రద్దు చేసుకోవలసి విచ్చినది. నేను చెక్కులు ఇచ్చినవారికి తేలియపరచాను. కొందరు పాత చెక్కులు తిరిగి ఇచ్చి వేరే బ్యాంకు చెక్కులను తిసుకున్నారు. కొందరు పాత చెక్కులు ఇచ్చి కొత్త చెక్కులను తీసుకొనుటకు రాలేదు. కొంత మంది కావాలని పాత చెక్కులు ఇవ్వటం లేదు. కావున నా చెక్కులకు నాకు ఎటువంటి సంబంధము లేదని తేలియజేస్తున్నాను.

యడ్లవల్లి సీతామహాలక్ష్మి
బ్రాడిపేట 6/13 నాగ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.4
గుంటూరు.

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఒ.యస్.నెం. 392/2021

బిట్వీన్:

ఆళ్ళ బేబి రాణి ... వాది

మరియు

జాగర్లమూడి దుర్గారాణి మరియు నలుగురు ... ప్రతివాదులు

టు,

(ప్రతివాది నెం. 5)

జాగర్లమూడి హరి హర సాయి ఏ సాయి తండ్రి లేట్ రామశాస్త్రి, కేర్ ఆఫ్ జాగర్లమూడి దుర్గా రాణి భర్త లేట్ రామశాస్త్రి, ఎంప్లాయ్, అమరలింగేశ్వర స్వామి వారి దేవస్తానము, అమరావతి పోస్ట్ మరియు మండలము, పల్నాడు జిల్లా. (ప్రతివాది నెం. 5)

పై నెంబరు దావాలో కోర్టు ద్వారా మీకు ఎన్ని సార్లు దావా సమనులు జారీ చేయగా మీరు సదరు దావా సమనులు తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీ కోర్టు వారు భావించి పై నెంబరు దావా సమను ఈ ప్రకటన ద్వారా జారీ అగుటకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున మీకు పై నెంబరు దావాలో మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల 2025 డిసెంబర్ నెల 31వ తారీఖున ఉదయం 10:30 ని॥లకు కోర్టులో మీరుగాని, మీ తరపున న్యాయవాదిగాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున పై దావాను తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వులు ప్రకారము)

వాయిదా తేది : 31.12.2025.

కె.యన్.వి.హరిబాబు అడ్వకేట్,
సత్తెనపల్లి,
సెల్ నెం. **9440213958**

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE :: TENALI
CREDITOR
I.P. No. 72/ 2025

Between:

Movva Naga Sai Himabindhu And 6 others .... Petitioners

And

1) Kolluru Uday Venkateswara Rao
2) Kolluru Pavani
3) Grandhi Chandra Lakshmi
4) Govt. Official Receivoer

... Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనర్లు ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది.15-12-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడుననియావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా:: 15-12-2025.

M.P. Bhimeswar
పిటీషనర్ తరపు అడ్వకేట్
తెనాలి, సెల్ నెం. 9133331157

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఒ.యస్. నెం. 232/2023

మన్న విజయకృష్ణ .... వాది

మరియు

దాసరి శివ నాగమల్లేశ్వర రావు .... ప్రతివాది

టు:

దాసరి శివ నాగమల్లేశ్వర రావు,
తండ్రి సూర్యనారాయణ, కసుకర్రు గ్రామం,
పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరున, పై కోర్టులో వాది మీ పై దావా దాఖలు చేసుకొనగా, మీరు దావా సమను తీసుకొనక జాప్యం చేయుచున్నందున శ్రీ కోర్టువారు బహిరంగ ప్రకటన ద్వారా సమన్లు ఉత్తర్వు జారీచేసి మీరు హాజరు అగుటకు ది.11-12-2025 వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం.10.30 ని॥లకు మీరు సదరు కోర్టువారి యెదుట హాజరై స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి, నిర్ణయించెదరని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది : 11-12-2025 **ఇట్లు**

పి. జయరాజు
వాది తరపున న్యాయవాది, పొన్నూరు,
పొన్నూరు మండలం,
గుంటూరు జిల్లా.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A. No.290 / 2024 in O.S No. 86/2016

Between:

Ramavathu Varshini Bai, being minor, Rep., by her next friend her Senior maternal aunt Banavathu Anjali Bai,

...Petitioner/ Plaintiff

Vs

Ramavathu Ravi Naik & another,

... Respondents/ Defendants

To:

1వ ప్రతివాది/1st Respondent :

Ramavathu Ravi Naik, S/o Kotya Naik, C/o Banavathu Nagulu Naik, Gottambadi Bazaar, Sugali Colony, Chilakaluripet Town & Mandal, Palandu District (old Guntur district),.

పై నెంబరు ఫైనల్ డిక్రీలో అడ్వకేట్ ను నియమించి షెడ్యూలు దాఖలా ఆస్తిని విభాగములు చేయుటకు I.A No 290/2024రుగా వేసిన పిటిషన్ నందు 1వ ప్రతివాది అయిన మీరు పై కోర్టునుండి అనేక మార్లు నోటీసులు / సమన్లు పంపిననూ మీకు ముట్టక/ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసు / సమన్లు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. వాయిదా తేది.19-12-2025 వ తేదీ అయియున్నది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది.19-12-2025న ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరుపు లాయరు గారి ద్వారా గానీ హాజరై పై దావాలో మరియు సదరు దావాలోని I.A No. 290/2024 నందు మీ యొక్క వాదనకు అనుగుణముగా సమాధానము మరి ఏదేని కౌంటర్ క్లెయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో పిటిషన్ తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది: 19-12-2025.

పమిడి రాజ్ కుమార్,
బాణావత్తు అమర్ నాయక్
వాది తరపు న్యాయవాదులు, చిలకలూరిపేట,

గట్టుపల్లి ఆధ్వర్యంలో 10 వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి - చేబ్రోలు

స్థానిక శివాలయంలో బుధవారం ఉత్సవంలా కొనసాగిన మహా అన్నదాన ప్రసాద కార్యక్రమానికి భక్తులు గ్రామ ప్రజలు పోటెత్తారు. కార్యక్రమం ప్రధాన ఆర్థిక సహకారి గట్టుపల్లి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. కుల, మతాలకతీతంగా అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు. అవసరమైన ప్రతిసారి ప్రజల సామాజిక అవసరాలకు అనుగుణంగా అందరికీ సహకారిగా నిలుస్తూ ముందుకెళుతున్న గట్టుపల్లి సుబ్రహ్మణ్యంపై ఈ ప్రాంతం ప్రజలు, భక్తుల ప్రశంసల కురిపించారు. స్థిర ఆస్తి వ్యాపారిగా గుంటూరులో స్థిరపడ్డ ఆయన సొంత ఊరు చేబ్రోలు గ్రామం. అన్నదాన ప్రసాదం ముగింపు రోజు అయిన బుధవారం భారీ ఎత్తున 10,000 మందికి ఆయన అన్నదానం చేశారు. కార్యక్రమంలో భారీ ఎత్తున తెలంగాణ జానపద కళాకారులతో, కేరళ డప్పులు, వాయిద్యాలతో సాంస్కృంతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మికత భక్తి పరవశం పెంపొందేలా నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణ పట్ల గ్రామ ప్రజలు, పెద్దలు, సినీ పరిశ్రమ, బుల్లితెర సెలబ్రిటీలు ప్రశంసలతో సుబ్రహ్మణ్యంకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూచిపూడి రవి శేఖర్, బిజెఆర్ కమిటీ అధ్యక్షులు కారుమూరి రాజేంద్రప్రసాద్, రామిశెట్టి శ్రీను, గట్టుపల్లి సుబ్బారావు , గురు స్వామి ఏపూరి వెంకటేశ్వరరావు, చేబ్రోలు జనసేన గ్రామ అధ్యక్షులు గట్టుపల్లి సుజిత్, ప్రముఖులుగా పాల్గొన్నారు.

ప్రకటన

మాచర్ల పట్టణం రథం బజారు హౌస్ నెంబర్ 13-162 లో నివాసం ఉండే చదలవాడ వెంకటేష్ S/o చదలవాడ శ్రీను అనే నాకు చెందిన డిప్లమా ఫస్ట్ ఇయర్ మార్క్స్ మెమో పోయినది. ది. 25-11-25 తేదీన ఇంటి నుండి బస్టాండ్‌కు ఆటోలో వస్తుండగా మెమో ఉన్న కవర్ జారిపోయినది. దానికోసం వచ్చిన దారిలో వెతికాను. కానీ కనిపించలేదు. మార్క్స్ మెమో ఎవరికైనా దొరికినట్లయితే పట్టణ పోలీస్ స్టేషన్లో కానీ, నా ఫోన్ నెంబర్ కానీ సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

నా ఫోన్ నెంబర్. 8106164602

పేరుమార్పు / సవరణ

నేను ఆత్మారాందాస్ భక్తి స్వరూప్ దామోదర్ స్వామి, S/o భక్తి స్వరూప్ దామోదర్ స్వామి, నివాసం : డోర్ నెం. ఎఫ్-2, వెంకటరమణ రెసిడెన్సీ, సుజుకి షోరూమ్ వీధి, ఉండవల్లి, తాడేపల్లి, గుంటూరుజిల్లా. ప్రస్తుతం నా యొక్క పాన్‌కార్డులో నాతండ్రిగారి పేరు శ్యామానంద దాస్ వైష్ణవ అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు నా యొక్క పాస్‌పోర్టు ప్రకారం నా తండ్రిగారి పేరు మార్పు చేయగా భక్తి స్వరూప్ దామోదర్ స్వామి అనగా **ఆత్మారాం దాస్ భక్తి స్వరూప్ దామోదర్ స్వామి S/o భక్తి స్వరూప్ దామోదర్ స్వామి (AtmaramDas Bhakti Swarup Damodar Swamy S/o Bhakti Swarup Damodar Swamy)**గా మార్పు చేయుట జరుగుతుంది.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెం.6/2024 ఇన్ ఓ.యస్.నెం.352/2016

బిట్వీన్:

గుత్తా ఆంజనేయులు ....డి.హెచ్.ఆర్.

మరియు

కూచా ప్రభాకరరావు ....జె.డి.ఆర్.

టు,

కూచా ప్రభాకరరావు, తండ్రి.వీరయ్య, నివాసం. ఫ్లాటు నెం.401, భవిష్య గోల్డ్, 1వలైను హనుమాన్ నగర్,జె.కె.సి.కాలేజీ రోడ్డు, గుంటూరు.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్.అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.10-12-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:10-12-2025

యడ్లపల్లి రామశేషయ్య,
మల్లెల నర్మద,
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్స్,
అరండల్ పేట 4/2, గుంటూరు.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A. No.289/2024 in O.S No. 86/2016

Between:

Ramavathu Varshini Bai, being minor, Rep., by her next friend her Senior maternal aunt Banavathu Anjali Bai,

...Petitioner/ Plaintiff

Vs

Ramavathu Ravi Naik & another,

... Respondents/ Defendants

To:

1వ ప్రతివాది/1st Respondent :

Ramavathu Ravi Naik, S/o Kotya Naik, C/o Banavathu Nagulu Naik, Gottambadi Bazaar, Sugali Colony, Chilakaluripet Town & Mandal, Palandu District (old Guntur district),.

పై నెంబరు OS. No: 86/2016 దావాలో I.A No. 289/2024రుగా వేసిన ఫైనల్ డిక్రీ పిటిషన్ నందు 1వ ప్రతివాది అయిన మీరు పై కోర్టునుండి అనేక మార్లు నోటీసులు / సమన్లు పంపిననూ మీకు ముట్టక / మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసు / సమన్లు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. వాయిదా 19-12-2025 వ తేదీ అయియున్నది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది.19-12-2025న ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరుపు లాయరు గారి ద్వారా గానీ హాజరై పై దావాలో మరియు సదరు దావాలోని I.A No. 289/2024 నందు మీ యొక్క వాదనకు అనుగుణముగా సమాధానము మరి ఏదేని కౌంటర్ క్లెయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో దావా యొక్క ఫైనల్ డిగ్రీ తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది: 19-12-2025.

పమిడి రాజ్ కుమార్,
బాణావత్తు అమర్ నాయక్
వాది తరపు న్యాయవాదులు, చిలకలూరిపేట

ANDHRA CHRISTIAN COLLEGE OF LAW

(Affiliated by Acharya Nagarjuna University)
Sambasiva Pet, Guntur

SPOT ADMISSIONS

A Few seats are available in 3 year LL.B., 5 year B.A. LL.B., and LL.M (CST) Courses.

Spot Admissions on : 05-12-2025
For eligibility, admissions and other details contact :
9493502873, 9885674071

- PRINCIPAL, AC COLLEGE Of LAW

GURAZALA NAGAR PANCHAYAT

E - Procurement Notice

Short Tender Notice No. : 99/GZL/2025/JA, Dt. 03-12-2025

1. PAUDA Funds No. of Works/ Value	04 No / Rs.28.03 lakhs
2.Bid Document Download Starting Date & Time	04-12-2025 at 11:30 AM
3.Bid Document Download End Date & Time	18-12-2025 at 04:00 PM
4.Bid Submission Closing Date & Time	18-12-2025 at 05:00 PM
5.Commercial Bid Opening Date & Time	18-12-2025 at 05:01 PM

E-Tender Website : http//tender.apeprocurement.gov.in/
E-Mail ID for clarifications / Communication npgurazala@gmail.com

Sd/- Y.V.L.Sivannarayana Rao, Commissioner,
Gurazala Nagar Panchayat: GURAZALA

నగర పాలక సంస్థ, గుంటూరు.

ఆర్.సి. నెం. 949610/2025/ఎ2-1 **ది. 2-12-2025**

బహిరంగ వేలము నోటీసు

గుంటూరు నగరపాలకసంస్థ యాజమాన్యమునకు చెందిన శ్రీనాథపీఠం షాపింగ్ కాంప్లెక్స్ లోని షాపు నెం.1,2,3, బి.ఆర్. స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్ లోని షాపు నెం.24A మరియు ఫస్ట్ ఫ్లోర్ లోని షాపు నెం,2, 3, 4, 5, 6, యల్.యల్.ఆర్ షాపింగ్ కాంప్లెక్స్ (ఫస్ట్ ఫ్లోర్) లోని షాపు నెం. 9, ఏటుకూరు రోడ్డు బోసు బొమ్మ సెంటర్ వద్ద షాపు నెం.1, బ్రహ్మానంద బిల్డింగ్ కాంప్లెక్స్ లోని షాపు నెం.12 మరియు షాపు నెం.2A, (3 సంవత్సరములకు నెల అద్దె పై లీజుకు యిచ్చుటకు) మరియు అడవి తక్కెళ్లపాడు లోని IHSDP షాపింగ్ కాంప్లెక్స్, షాపు నెం.7, 10 (ఫస్ట్ ఫ్లోర్) (5 సంవత్సరములకు గుడ్ విల్ పద్ధతి పై లీజుకు యిచ్చుటకు) ది.18-12-2025న ఉదయం 11.00 గం లకు నగర పాలక సంస్థ కార్యాలయము లోని పార్కింగు ప్రదేశములో కమిషనరు గారిచే గాని, వారు అనుమతించిన వారితో గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

ఇతర వివరముల కొరకు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగము నందు కార్యాలయపు పనివేళల యందు A2-1 గుమస్తా గారిని సంప్రదించవలెను.

సం/- కమీషనరు
నగర పాలక సంస్థ,గుంటూరు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC-CS/006/2015,
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABCCS, C/o Yadavalli Vari Satram, Beside Modern Theatre, Kothapeta, Guntur, Guntur(D), A.P.-522201. Ph : 0863-2958557, 9281029467

ఈ ప్రకటనలోని వారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి సొసైటీ నందు తనఖా పెట్టి, అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్తి తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా సొసైటీకి తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
1.	Sri YALLAPRAGADA SAI PRASAD SARMA, GL No: 95256 S/o RAGHURAMA SARMA # 22-5-65, Sarojininaidu street, Kothapeta, Tenali-522201. Mobile No :-7981530841/ 9701741364	The property which is an extent of 82.4 Sq. Yards of house site along with semi finished/under construction RCC roofed house therein, in Demarcation No: 522-3, Near Door No:26-4-6, Ward No. 18, Asst no. 1028040424, Situated at Nazarpet, Tenali, Guntur District. **Value : Rs. 15.50 lacs**

Guntur
Dt. 29/11/2025

Branch Manager
Sd/- DVS PAVAN KUMAR
Cell : 9281029467

శిథిలావస్థకు పాఠశాల భవనం.. విన్నవించినా స్పందన శూన్యం..

చర్చిలో నిర్వహిస్తున్న తరగతులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండలంలోని గొట్టిపాడు ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల తరగతి గదిలో కూర్చున్న విద్యార్థులకు, వారికి బోధించే ఉపాధ్యాయులకు పాఠాల మీద శ్రద్ధ కంటే తమ మీద ఎప్పుడు పెచ్చులూడి పడతాయోననే భయం వెంటాడుతోంది. ఇక్కడ ఈ పాఠశాలను 1978లో రెండు గదులతో ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు పథకం కింద ఈ పాఠశాల దుస్థితిని మార్చాలనే ప్రయత్నాలు ఫలించలేదు. మధ్యాహ్నన్న భోజనం, ఇతర సమయాల్లో నీరు తాగాలన్నా ఆ ఏర్పాటేమీ లేదు. రెండు కిలోమీటర్ల దూరం నుండి రెండు క్యాన్‌లను తెచ్చుకుని తాగుతున్నారు. ఇతర అవసరాలకు బోరు నీరు వాడుతున్నారు. మురుగుదొడ్ల సదుపాయమూ లేదు. ఈ పరిస్థితి ఏళ్ల తరబడి కొనసాగుతుండడంతో తరగతుల నిర్వహణ కష్టమై కొద్ది నెలలుగా తరగతులను పాఠశాల ఎదురుగా ఉన్న ఓ చర్చిలో నిర్వహిస్తున్నారు.

పాఠశాల కొన్నేళ్లుగా శిథిలావస్థలో ఉందని, పాములు సంచరిస్తున్నా అధికారులు పట్టించుకోలేదని, జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసి ఫలితం లేదని గ్రామానికి చెందిన న్యాయవాది జి.రవితేజ అన్నారు. వీటన్నింటి నేపథ్యంలో 30 మంది వరకు విద్యార్థులను తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో చేర్చారని, వారికి ఫీజులు చెల్లించే స్తోమత లేకున్నా ఇక్కడి పరిస్థితి చూసి పిల్లల్ని పాఠశాలకు పంపలేకపోతున్నారని తెలిపారు.

పాడైపోయిన గొట్టిపాడు ప్రాథమిక పాఠశాల భవనం

రాత్రివేళ ట్రాక్‌ను దాటుతున్న విద్యార్థినులు

రైల్వే గేటు మూసివేతతో అవస్థలు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని సాతులూరులో ఉన్న రైల్వే గేటును బుధవారం ఉదయం 9 గంటలకే మూసేయడంతో మార్గంలో ప్రయాణించే వాహనదార్లు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గేటు వరకు వచ్చి అక్కడి నుండి మరో వాహనంలో వెళ్లాల్సి రావడంతో సమయంతోపాటు ఆర్థికంగానూ నష్టపోతున్నారు. పైగా హెచ్చరికలేమీ లేకుండా మూసేశారని, ఇది తెలియక వచ్చిన తమకు ఇప్పుడు ఎటు వెళ్లాలో తెలియడం లేదని పలువురు దూర ప్రాంత ప్రయాణికులు వాపోయారు. ఈ మార్గంలో సాతులూరు, చందవరం, తూబాడు, నాదెండ్ల, చిరుమామిళ్ల, జంగాలపల్లి, లింగారావుపాలెం, సొలస, యడ్లపాడు, బోయపాలెం, తిమ్మాపురం, గణపవరం తదితర గ్రామాలకు వందల సంఖ్యలో వాహనాలు, వేల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్పిన్నింగ్ మిల్లుల కార్మికుల అవస్థలు అన్నీఇన్నీ కావు. మూడ్రోజులుగా ఇదే పరిస్థితి నెలకొనడంతో అంతా గందరగోళంగా మారింది. సాయంత్రం సమయంలో కోచింగ్ సెంటర్‌కు వెళ్లి వచ్చే విద్యార్థులు రాత్రి సమయాల్లో ట్రాక్ దాటుకుంటూ వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉందని అంటున్నారు. సొంత వాహనాలు లేని వారి అవస్థలైతే వర్ణనాతీతం.

పాఠశాల బస్సుల తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని సన్‌షైన్ స్కూల్ బస్సులను అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వంశీకృష్ణ బుధవారం తనిఖీ చేశారు. స్కూల్ బస్సుల్లో విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని యాజమాన్యానికి సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యాలపై ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానికంగా స్కూల్ బస్సులను పల్నాడు జిల్లా రవాణా శాఖాధికారి జి.సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీ చేశారు. అద్దంకులు లేని అత్యవసర ద్వారం, స్పీడ్ గవర్నర్, ఫైర్ సిస్టం, ఫైర్ డి టెక్షన్ సూపర్ విడర్ తదితర అశాలను పరిశీలించారు. హెండ్ బ్రేక్, అంబర్ ప్లాసింగ్ లైట్స్, నాలుగు ప్రక్కల సిగ్న ల్స్ లైట్స్ ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. 17 బస్సులను తనిఖీ చేసి 8 బస్సులకు నోటీసులు ఇచ్చినట్లు చిలకలూరిపేట మోటార్ వాహనాల త నిఖీ అధికారి ఎన్.గోపాల్ తెలిపారు. ఇప్పటి వరకు 71 బస్సులను తనిఖీ చేసి 30 బస్సులకు నోటీసులు ఇచ్చామన్నారు.

స్క్రబ్ టైఫస్ జ్వరాలతో ఆందోళన చెందనక్కర్లేదు

ప్రభుత్వాస్పత్రుల్లో అందుబాటులో మందులు : డాక్టర్ ఎం.విజయ్‌నాయక్

ప్రజాశక్తి - కారంపూడి

స్క్రబ్ టైఫస్ జ్వరాల పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, శరీరంపై చిన్న నల్లమచ్చ గుర్తిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, మందులు అందుబాటులో ఉన్నాయని గాదెవారిపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎం.విజయ్ నాయక్ అన్నారు. వర్షాకాలంలో ఎక్కువగా చిగ్గర్ మైట్ (కీటకం) ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ఈ జ్వరాలను అరికట్టాలంటే ముందుగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని చేతులు కాళ్లు పూర్తిగా కప్పే దుస్తులను ధరించాలని చెప్పారు. మూడ్రోజుల వరకు జ్వరం తగ్గకుంటే రక్తపరీక్షల స్క్రబ్ టైఫస్‌ను గుర్తించవచ్చని అన్నారు. చిన్న నల్లమచ్చ, దద్దురు మాదిరిగా శరీరంపై కనిపించి, కండరాల నొప్పులు, జ్వరం వచ్చినట్లు అయితే అటువంటి లక్షణాలు గల వారు వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. ఈ జ్వరాలకు సంబంధించి కొన్ని కేసుల్లో నల్లమచ్చ కనపడకపోవచ్చని తెలిపారు. దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల పక్కన నివసించే వారిపై దీని ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ పురుగులు మనుషులను కుడుతుంటాయని, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ వ్యాధికి సంబంధించి మందులు ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని, డాక్సీసైక్లిన్, అజిత్రోమైసిన్ మాత్రలతో ప్రథమ చికిత్స పొందవచ్చని వివరించారు. ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు గ్రామాల్లో పర్యటించి ఎవరైనా జ్వరాల బారిన పడితే ఆ సమాచారాన్ని పిహెచ్‌సికి ఇవ్వాలని కోరారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ చదలవాడ ఆదిత్య, బొడ్డపాటి పేరయ్య

400 మందికి ఉచితంగా వైద్యసేవలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మండలం ఇక్కుర్రు గ్రామంలో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో, కాటూరి మెడికల్ కళాశాల సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించగా ఎమ్మెల్యే కుమారుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య ప్రారంభించారు. 400 మందికి వివిధ రకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎన్.రామచంద్ర ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ బొడ్డపాటి పేరయ్య, నాయకులు కూరపాటి శ్రీనివాసరావు, కొల్లి వెంకటేశ్వర్లు, కనుమూరి రమేష్, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్యారోగ్య శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్‌ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధవారం కలిశారు. నరసరావుపేట ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి సహకరించాలని కోరడంతోపాటు 100 పడకల మదర్ అండ్ చైల్డ్ హాస్పటల్ నిర్మాణానికి ప్రతిపాదనలు ఇచ్చారు. జిల్లాలో ఆయుర్వేదం, హోమియోపతి సహా సాంప్రదాయ వైద్య విధానాల అవసరం పెరుగుతోందన్నారు. నరసరావుపేటలో ఆయుష్ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హాస్పటల్లో ఉన్న 200 ఉన్న బెడ్లను 350కు పెంచాలని విన్నవించారు. ఎమ్మెల్యే వెంట ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ నరసరావుపేట పట్టణ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమావేశంలో నాయకులు... ఎన్నికైన నూతన అధ్యక్ష కార్యదర్శులు

పల్నాడు జిల్లాలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పోరాడుతుందని జిల్లా కన్వీనర్ కె.సాయికుమార్ అన్నారు. పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో నరసరావుపేట పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎ.ఆనంద్, శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా మస్తాన్, సహాయ కార్యదర్శిగా పి.శ్రావణ్ కుమార్, సభ్యులుగా అఖిల్, మణికంఠ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అండగా ఉంటూ వారికి నాణ్యమైన ప్రభుత్వ విద్య అందేలా కృషి చేయాలన్నారు. అక్షరాస్యత పరంగా వెనుకబడిన పల్నాడు జిల్లాలో విద్యాభివృద్ధి కీలకమని, ఇందుకోసం ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావొస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పెండింగ్ ఉన్న బకాయిలు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేసి సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా గర్ల్స్ కన్వీనర్ కె.నవిత మాట్లాడారు.

అధిక దిగుబడులిచ్చే సంగం డెయిరీ ఎస్.ఎస్.ఆర్ అర్జున్-4 వంగడాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తెగుళ్లను తట్టుకునే, అధిక దిగుబడులిచ్చే వంగడాలు సాగుతో ఆర్థికాభివృద్ధి సాధించాలని రైతులకు లాం విశ్రాంత శాస్త్రవేత్త ఆలపాటి సత్యనారాయణ సూచించారు. సంగం డెయిరీ ఆధ్వర్యంలో పరిశోధన చేసిన ఎస్.ఎస్.ఆర్ అర్జున్-4 విత్తన వంగడాలతో నరసరావుపేట మండలం గురవాయిపాలెం గ్రామంలో సాగు చేసిన పొలాలను ఆయన బుధవారం పరిశీలించారు. అధిక దిగుబడుల కోసం మితిమీరి రసాయనిక ఎరువులు వినియోగిస్తే భూమిలో కర్బన శాతం తగ్గిపోతుందన్నారు. ఎకరాకు 12 టన్నుల పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువులు సాగు చేపట్టాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా ప్రధాన పంట పొలంలో 5 సెంట్లలో బలమైన వేరు వ్యవస్థ ఉన్న పిలకలు నాటుకుని విత్తనాలు తయారు చేయవచ్చని చెప్పారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా పొలంలో కుళ్ల బెట్టాలన్నారు. ఎస్.ఎస్.ఆర్-4 వంగడం 135 నుండి 140 రోజులలో కోతకు వస్తుందని, ఎండాకు తెగులు, దోమ పోటును తట్టుకుంటుందని తెలిపారు. సంగం డెయిరీ జోనల్ మేనేజర్ కె.నరేష్‌బాబు మాట్లాడుతూ పాడి రైతులకు తక్కువ ధరకు మేలు జాతి వంగడాలు అందించాలనే లక్ష్యంతో సంగం డెయిరీ ఆధ్వర్యంలో పరిశోధనలు చేసి అన్ని రకాల విత్తన వంగడాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు.

ప్రస్తుతం రైతులు సాగు చేసిన ఎస్.ఎస్.ఆర్-4 అర్జున్ రకం పంట పొలంలో 50 నుండి 55 బస్తాలు దిగుబడి వస్తుందన్నారు. కంకిలో 400కు పైగా దృఢమైన గింజలు ఉన్నట్లు రైతులు చెప్పారన్నారు. కార్యక్రమంలో గురవాయిపాలెం పాలకేంద్రం అధ్యక్షులు ఎ.పూర్ణచంద్రరావు, రైతులు గురుస్వామి, హనుమంతరావు, పేరయ్య, నాగయ్య, కొండ్రు మస్తాన్‌రావు, శ్రీనివాసరావు, వెంకట కోటేశ్వరరావు పాల్గొన్నారు.

డిమాండ్ ఉన్న పంటల సాగుకు అడుగులు పడాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో డిమాండ్ ఉన్న పంటల సాగుకు అడుగులు పడాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారీయా పిలుపునిచ్చారు. "రైతన్నా! మీ కోసం" కార్యక్రమం జిల్లాలో బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరించేలా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని చెప్పారు. అగ్రిటెక్, డిమాండ్ ఉన్న పంటల సాగు, మార్కెటింగ్ సౌకర్యం పెంపు, పకతి సేద్యం, భూసార పరీక్షలు, పంట ఉత్పత్తులకు ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా అధిక ధర వచ్చేలా చేయడం వంటి అంశాలపై రైతాంగానికి అవగాహన కలిగించేలా కార్యక్రమం నిర్వహణ

జరుగుతోందని వివరించారు. జిల్లాలో 1,06,329 మంది రైతుల ఖాతాల్లో రూ.70 కోట్లు జమ అయిందన్నారు. ఇందులో అన్నదాత సుఖీభవ కింద రూ. 53.16 కోట్లు, పి.ఎం. కిసాన్ కింద రూ.16.84 కోట్లు జమ చేయడం జరిగిందని వివరించారు. రైతులు ఎవరి మీద ఆధారపడకుండా సకాలంలో వ్యవసాయ పనులు చేసుకొనుటకు, పెట్టుబడులు పెట్టుటకు దోహదం చేస్తుందని చెప్పారు. వ్యవసాయం, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్యరంగాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్యం పై 100 శాతం సబ్సిడీని ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ - పి.యం. కిసాన్ పథకం కింద రెండు విడతలు విడుదల జరిగిందన్నారు. సాగు భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు, అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 14 వేలు, పి.యం. కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు వెరసి రూ.20 వేలు చొప్పున సంవత్సరానికి ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. ఖరీఫ్ లో 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని చెప్పారు. కొనుగోలు చేసిన 48 గంటలోనే చెల్లింపులు జరుపుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తాడికొండ శాసన సభ్యులు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

మొక్కలు విరివిగా నాటటానికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతన రోడ్ల నిర్మాణ సమయంలోనే రోడ్ల పక్కన మొక్కలు నాటడానికి వీలుగా రింగ్స్ ఏర్పాటు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ముత్యాలరెడ్డినగర్, స్వర్ణభారతి నగర్, విజయపురి కాలనీ, జేకేసి రోడ్, శ్రీనివాసరావు తోటల్లోని పలు ప్రాంతాలను పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పర్యావరణ పరిరక్షణ, మిషన్‌గ్రీన్ గుంటూరులో భాగంగా పచ్చదనం పెంపుకు మొక్కలను విరివిగా నాటడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన రోడ్ల నిర్మాణ సమయంలో తప్పనిసరిగా మొక్కలు నాటడానికి తగినస్థలం ఉండేలా ఇంజినీరింగ్ అధికారులు దష్టిసారించాలన్నారు. అలాగే డ్రైన్లు నిర్మాణం చేయకుండా రోడ్లను ప్రతిపాదించవద్దన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలకు సంబందిత ఎమినిటి కార్యదర్శి, ఏఈలే భాధ్యత వహించాలని స్పష్టం చేశారు. చాలా ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు షిఫ్ట్ చేయకుండా రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, తొలుత స్తంభాలను షిఫ్ట్ చేసిన అనంతరమే నిర్మాణాలు చేయాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి, ప్రతి ఇంటి నుండి తడిపొడిగా వ్యర్ధాలను తీసుకోవాలని, రోడ్ల మీద చెత్త డంపింగ్ పాయింట్‌లు ఉండడానికి వీలు లేదన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో మధ్యాహ్నం కార్మికులు తప్పనిసరిగా డ్రైన్ల శుభ్రం, గ్యాంగ్‌వర్క్‌లు చేపట్టాలని ఆదేశించారు. మధ్యాహ్నం జరిగే పనులను డిప్యూటీ కమిషనర్లు ఆకస్మిక తనిఖీలు చేస్తారన్నారు. పర్యటనలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, డిఈఈ రమేష్‌బాబు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఎమ్‌టిఎంసి వద్ద మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - మంగళగిరి

కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాల ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ 12 పిఆర్సి కమిటీ నియమించి మున్సిపల్ కార్మికులందరికీ వేతనాలు పెంచాలని అన్నారు. సమ్మె కాలపు ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్లాప్ డ్రైవర్లకు ప్రతి నెల జీతాలు చెల్లించాలని అన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు, ఇల్లు కేటాయించాలని అన్నారు. కార్పొరేషన్ కమిటీ నాయకులు బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రాడ్యుటి చెల్లించి వయోపరిమతి 62 సంవత్సరాలకు పెంచాలని అన్నారు. చెప్పులు, సబ్బులు, నూనెలు, యూనిఫామ్ రెండు సంవత్సరాలు ఇవ్వాలని అన్నారు సిఐటియు పట్టణ అధ్యక్షులు వై కమలాకర్ మాట్లాడుతూ బదిలీ, కోవిడ్ కార్మికులను ఆప్కాసులు చేర్చాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వై శివ నాగేశ్వరరావు, కే వెంకటేశ్వరమ్మ, ఎం శ్రీనివాసరావు, కే నాగరాజు, కే అంజిబాబు బి శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ ఆలిం భాషకు వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేద్దాం : యుటిఎఫ్

ప్రజాశక్తి- తాడేపల్లి

ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హక్కులతో పాటు బాధ్యతలు కూడా సక్రమంగా నిర్వర్తించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యు రాజశేఖర్ కోరారు. బుధవారం యుటిఎఫ్ మండల మహాసభ తాడేపల్లిలో ఉపాధ్యాయురాలు సుబ్బమ్మఅధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను మరింత బలోపేతం చేయడానికి అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మెరుగైన ఫలితాల కోసం అదనపు గంటలు వెచ్చించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం యుటిఎఫ్ తాడేపల్లి మండల అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు (కెవిఆర్), కార్యదర్శిగా సత్య శివ నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన, వేరే ప్రాంతాల నుండి బదిలీపై తాడేపల్లి మండలానికి వచ్చిన ఉపాధ్యాయులను సన్మానించారు.

365వ రోజుకు ఎసిసి కార్మికులు దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి: న్యాయపరంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారానికి (365 రోజులు)సంవత్సరం పూర్తయ్యాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కేస్టీవెన్, షైకసుభాని, సువర్ణకుమారి, వేమురిబ్కా, శారదా ప్రారంభించారు. దీక్షల్లో బత్తులభూలక్ష్మి, ఏనుగుల రమాదేవి,ఈదులమూడి శారమ్మ, తుపాకులదుర్గాభవాని, దర్శి నాగమల్లేశ్వరి కూర్చున్నారు. గురువారంప్రకాశనగర్ సెంటర్లో ఉదయం 10గంటలకు, దీక్షలు సంవత్సరం అయినా, సమస్య పరిష్కారం కానందున, నిరసన సభ జరుగుతుందని స్టీవెన్ అన్నారు. ఈ కార్యక్రమం లో అంకయ్య, యహెూషువ, నాగేశ్వరావు, ఏసోబు, ఇశ్రాయిల్, సాంబశివరావు,రమణమ్మ, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

7న అంబేద్కర్ వర్ధంతి సభ

ప్రజాశక్తి-గుంటూరు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సభ ఈ నెల 7న, సాయంత్రం 5 గంటలకు బ్రాడిపేట లోని యూటీఎఫ్ హాల్లో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు తెలిపారు. సభ కు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జాషువా, పూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుల నిర్మూలన అంశంపై ప్రముఖ సాహితీ విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య, ప్రముఖ కవి, సాహితీ విమర్శకుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు ప్రసంగిస్తారని వివరించారు. ఈ వర్ధంతి సభలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, సాహితీ పరిశోధకులు పారా అశోక్, అంబేద్కర్ ఎస్.ప్రకాష్, లక్ష్యం దినపత్రిక ప్రధాన సంపాదకులు చల్లా మధుసూదన్ రావు, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పీఏ కిరణ్ కుమార్ లు పాల్గొంటారని వివరించారు. ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విసి కె పార్టీ మహిళా విభాగం ఎపి రాష్ట్ర అధ్యక్షురాలు రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ, బి.విల్సన్ పాల్గొన్నారు

రైతులకు భరోసా కల్పించాలని వినతి

ప్రజాశక్తి - తెనాలి

ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ఆ మేరకు రైతులకు భరోసా కల్పించాలని సిపిఎం నాయకులు సబ్ కలెక్టర్ కార్యాల యంలో బుధవారం వినతిపత్రం సమర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కె బాబు ప్రసాద్ సారధ్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారిని కలిసి ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం చేసిన ప్రకటనకు అనుగుణంగా రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయానికి అవగాహన కల్పించి, మద్దతు ధర లభించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్ వలి, ఎస్. సుబ్రహ్మణ్యం, పి రాజ శేఖర్ పాల్గొన్నారు.

పోలీస్ శాఖ పట్ల ప్రజలకు భరోసా కల్పించండి

గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

ప్రజాశక్తి - తాడికొండ

ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందిస్తూ, పోలీస్ శాఖ పట్ల ప్రజలకు భరోసా కల్పించాలని గుంటూరు జిల్లా ఎస్పివాకుల్ జిందాల్ అన్నారు. బుధవారం తాడికొండలోని పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలోని గ్రామాల వారీగా నేరాలు విలేజ్ అడాప్టెడ్ కానిస్టేబుల్ ద్వారా ప్రతి గ్రామ సమాచారాన్ని సేకరించి, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. సచివాలయ మహిళా పోలీసుల ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించి, వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టుల గురించిక్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి, వాటి భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. దర్యాప్తులు పెండింగులో ఉన్న కేసులు, దీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న కేసులు, కోర్టుల్లో ట్రైల్ పెండింగు ఉన్న కేసులు, అరెస్టులు పెండింగు కేసులు, ఛార్జ్ షీట్లు పెండింగ్ ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాల, చట్ట పరమైన చర్యల గురించి విద్యా సంస్థలు, ఇతర ప్రదేశాల్లో అవగాహన కల్పించి, ఎవరూ వీటికి లోనుకాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవించే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి,రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. తనిఖీలలో ఎస్పీ వెంట తుళ్లూరు డిఎస్పీ మురళీ కృష్ణ, డీఎస్పీ గొట్టిపాటి శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు ముందుకు రాకుంటే భూ సేకరణ

మంత్రి పి.నారాయణ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ పునరుద్ఘాటించారు. రాజధాని ప్రాంతం, రాయపూడి సిఆర్‌డిఎ కార్యాలయంలో బుధవారం మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. రైతుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతున్నాయని మంత్రి చెప్పారు. ఇంకా 2,168 మంది రైతులకు 7,743 ప్లాట్లు లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని రైతులకు ఫోన్ చేసి సమాచారం ఇస్తున్నా మన్నారు. భూములిచ్చిన రైతులకు ఇంకా 719 ఎకరాల మేర ప్లాట్ లు కేటాయించాల్సి ఉందన్నారు. 29గ్రామాల పరిధిలో భూ సమీకరణలో భూములు ఇవ్వని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నామని, రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తామని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. సి ఆర్ డి ఎ కార్యాలయంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామన్నారు. రాజధాని లో 30శాతం గ్రీనరీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 133.3కి.మీల పరిధిలో ప్లాంటేషన్ ప్రణాళిక రూపొందించామని, ఇందుకనుగుణంగా వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివద్ధి చేపడుతున్నామన్నారు.శాఖమూరు, కృష్ణాయపాలెం, నీరుకొండల్లో గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్ కు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, వచ్చే జనవరి నెలాఖరుకల్లా టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు.సీజన్ లో వచ్చే ఫ్లవర్స్ ప్రకారం బ్యూటిఫికేషన్ ఉంటుందన్నారు.22 రోడ్లలో రెండు వైపులా బఫర్ జోన్ లో గ్రీనరి అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. కార్యక్రమంలో ఎడిసి చైర్ పర్సన్ డి లక్ష్మీపార్థసారధి పాల్గొన్నారు.

ఎమ్‌టిఎంసి పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడతామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కే నారాయణ అన్నారు. బుధవారం రాత్రి మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆత్మకూరులో ఉన్న ఎంటీఎంసీ కార్పొరేషన్ కి చెందిన కంపోస్ట్ యాడ్ ను పరిశీలించడం జరిగిందని అన్నారు. సమీక్షా సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 1167 కోట్ల రూపాయలతో 513 కిలోమీటర్ల మేర డ్రైనేజీ నిర్మాణం చేస్తామని తెలిపారు.హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో సీఆర్డీఏ,ఎంటీఎంసీ నిధులతో కలిసి

పనులు చేపడతామని అన్నారు. మంగళగిరి నుంచి రాజధాని అమరావతిలోకి వెళ్లే రోడ్ల పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో ప్రతి రోజూ 7000 టన్నుల చెత్త వస్తుందని తెలిపారు.గత చెత్త ప్రభుత్వం పన్ను వేసి 85 లక్షల టన్నుల చెత్త వదిలి వెళ్లిపోయిందని అన్నారు.2014-19 మధ్య రాష్ట్రంలో 10 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారు.గత ప్రభుత్వం 8 ప్లాంట్లను రద్దు చేసిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం రాగానే తిరిగి ప్లాంట్ల ఏర్పాటు ప్రారంభించాం అని తెలిపారు. ఇళ్లలో నుంచి వచ్చే కూరగాయల వ్యర్థాలు,చికెన్ వ్యర్ధాలను కూడా ప్రాసెస్ చేసేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లు,బయో గ్యాస్ ప్లాంట్ లు,కంపోస్ట్ యార్డుల ద్వారా ఘన వ్యర్ధాలను పూర్తిగా ప్రాసెస్ చేస్తాం అని చెప్పారు. సమీక్షా సమావేశంలో కార్పొరేషన్ కమిషనర్ ఎస్ ఆలిం భాష, అడిషనల్ కమిషనర్ కే శకుంతల, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతునన రాఘవేంద్రరావు

ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల విద్యావనరుల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధి కారి-2 రాఘవేంద్రరావు, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎమ్ నాగేంద్రమ్మ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సమాజంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను, దివ్యాంగులను చిన్నచూపు చూడవద్దని వారికి విద్యా రంగంలో సమాన అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులలో ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సహిస్తూ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఈడి టీచర్లు పి.అర్జున్ ఏ.శ్రీలత, శ్రీనివాసరావు, ఫిజియో థెరపిస్ట్ ప్రశాంతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి - రాజుపాలెం

అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తహశీల్దార్ సరోజ, ఎంపీడిఓ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం గ్రామ సచివాలయం ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సరోజ, శ్రీనివాసరావు మాట్లాడుతూ సాగుకు టెక్నాలజీ తోడైతే రైతులు మరింత ఆర్థిక ప్రగతినీ చేస్తున్నారన్నారు. సమాజంలో నేడు మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకొని, పంటల మార్పిడి పాటించాలని సూచించారు. సమావేశంలో టీడీపీ సీనియర్ నేత పులిబండ్ల సాంబశివరావు, మాజీ సర్పంచ్ జెట్టి కోటేశ్వరరావు, పెద్దింటి శ్రీనివాసరావు, హార్టికల్చర్ అసిస్టెంట్ గాలిబ్‌షా, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన రైతున్న మీకోసం

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ మండల పరిధిలోని రైతు సేవ కేంద్రాల్లో రైతన్న మీకోసం ఈ నెల 24వ తేదీ నుండి నుంచి 29వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేయడం జరిగిందని అగ్రికల్చర్ ఏవో తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపు ముగింపు సందర్భంగా బుధవారం ప్రతి రైతుసేవ కేంద్రం పరిధిలో సమావేశం పెట్టడం జరిగిందని రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పంచాయతీ కార్యదర్శిలు, విఆర్వోలు, పశు వైద్య శాఖ, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పశు వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కుమారుడు కనపడటం లేదని ఫిర్యాదు

ప్రజాశక్తి - యడ్లపాడు

తన కుమాడురు కనిపించడం లేదని మండలంలోని జొన్నలగడ్డ గ్రామానికి చెందిన ఎన్.బ్రహ్మం స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మం మాట్లాడుతూ తన కుమారుడు మహంకాళేశ్వరరావు, (260 నవంబర్ 23వ తేదీ నుంచి కనిపించడంలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రజలు ఎవరైనా మహంకాళేశ్వరరావు సంబంధించిన సమాచారం గమనించిన పక్షంలో సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరుతున్నారు.

నేడు మంచికల్లు పోలేరమ్మ తిరునాళ్ల

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని మంచికల్లు గ్రామ పోలేరమ్మ తిరునాళ్ల గురువారం జరగనుంది. అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మార్గశిర ఏకాదశి మొదలు బహుళ పాడ్యమి వరకు ఈ ఉత్సవాలను జరుగుతాయి. గురువారం కోర్లపౌర్ణమి రోజున నిర్వహించే శిడిమాను ఊరేగింపు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. తిరునాళ్లలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ నందరెడ్డిలు హాజరుకానున్నారు.

రైతులు డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి

జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

దిడుగు గ్రామంలో రైతన్న మీకోసంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, గోలి గ్రామంలో వర్క్‌షాపులో పాల్గొన్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - అమరావతి

జిల్లా రైతులు పత్తి, మిర్చి పంటలకు ప్రత్యామ్నాయంగా డిమాండ్ ఉన్న ఇతర పంటల సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని దిడుగు గ్రామంలో రైతన్న మీకోసం" కార్యక్రమం బుధవారం నిర్వహించారు.మునుగోడు సొసైటీ ద్వారా రైతులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం, ఏక కాలంలో వివిధ రకాల పంటలు సాగు చేసే విధానాలు అవలంబించాలన్నారు. రైతు సేవా కేంద్రం వద్ద ప్రతి నెలా కిసాన్ మేళా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎరువుల పంపిణీ విషయంలో సొసైటీల ద్వారా పంపిణీ చేసే ఎరువులను సైతం రైతు సేవా కేంద్రాల వద్దే పంపిణీ చేసే అవకాశం పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఆర్డీఓ రమణాకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, ప్రకృతి వ్యవ సాయ అధికారి అమల కుమారి, తహశీల్దార్ దానియేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

రైతన్నలకు ఆధునిక సాంకేతికతను తీసుకొచ్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే ధ్యేయంతో సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అందులో భాగంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా ఆధ్యయనం చేయడానికి గ్రామాల బాట పట్టామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గోలి గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వర్క్ షాపులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏవో కట్టా లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. స్టాల్స్ ఏర్పాటు చేసిన కూరగాయలు, ధాన్యంలో తేమ చూసే యంత్రాన్ని ఆసక్తిగా గమనించారు. ఈ కార్యక్రమంలో జేడీఏ జగదీశ్వ రరెడ్డి, ఉద్యానాధికారి ఎనిబెరా మెహన్, కోరే నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ల్యాబ్ అంజి, బి.నాగేశ్వరరావు, త్రిపుర గోవర్ధనరావు, టీడీపీ మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, డీసీ చైర్మన్ పి.నరశింహారావు, మార్కెట్ యార్డు చైర్మన్ ఆర్. మధు, వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ దుర్గారావు, సుమంత్ రెడ్డి, రామకృష్ణ, అల్లం బ్రహ్మ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం భృగుబండ గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో బుధవారం నిర్వహించారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి,ఎడిఎ బి రవి బాబు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు జనసేన నాయకులు తవిటి భావన్నారాయణ తెలుగు మహిళా అధ్యక్షురాలు తోట అంబిక , ఏవో బి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని మండలంలోని అన్ని సచివాలయ పరిధిలో రైతన్న మీకోస కార్యక్రమం జరిగింద.ఇ ఈ సందర్భంగా గ్రామసభలు నిర్వహించారు. నాదెండ్ల గ్రామంలో జరిగిన సభలో మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత, గ్రామ పశుసంవర్ధక సహాయకులు అబ్రహాం మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు యనమదల సూర్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ సల్మాన్, మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత , పంచాయతీ విఆర్ఓ అబ్దుల్ బాషా , గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మణ్ నాయక్,శివ రెడ్డి,అనిల్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని మండలంలోని అన్ని సచివాలయ పరిధిలో రైతన్న మీకోస కార్యక్రమం జరిగింద.ఇ ఈ సందర్భంగా గ్రామసభలు నిర్వహించారు. ఉన్నవ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడారు. స్థిరమైన ఆదాయం, గ్రామీణ ఉపాధి, మహిళలకు ఆర్థిక సాధికారత, పట్టు పరిశ్రమలకు ప్రభుత్వ మద్దతు తదితర అంశాలపై రైతులకు వివరించారు. పశుసంవర్ధక సహాయ సంచాలకులు, ఎడ్లపాడు డాక్టర్ ఎం.నాగేశ్వరావు, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సాంబశివరావు, బ్రీడింగ్ డిపార్ట్మెంట్ డాక్టర్ చాముండేశ్వరి, అగ్రికల్చర్ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ డాక్టర్ రామారావు, అగ్రికల్చర్ ఎకనామిక్ శాస్త్రవేత్త డాక్టర్ రామారావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వీరారెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు సాయిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత, మండల వ్యవసాయ అధికారి ఎ.హరి ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ జయ బాబు, విఆర్ఓ అశోక్, గ్రామ వ్యవసాయ సహాయకులు సౌజన్య, గ్రామ పెద్దలు, రైతుల పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని : ఎమ్మెల్యే జూలకంటి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనంద రెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

ఉరకలేత్తే యువత పరాన్న జీవులుగా ఎప్పుడూ మారకూడదని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, వారే లక్ష్యాలను సాధించగలరని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. సీడాప్, డీఆర్డీఏ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో డ్వాక్రా మహిళా సంఘాల వీవోలతో గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ యువతకు కూటమి ప్రభుత్వం ఒక సువర్ణ అవకాశాన్ని కల్పిస్తుందని, అందరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నియోజకవర్గంలోని ఐదు మండలాల డ్వాక్రా వివోలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలు లాభదాయకం : చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి-ఈపూరు

రైతులకు ఉద్యాన పంటలు లాభదాయకమని ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని గోపువారిపాలెం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రూ. 32 లక్షల నిధులతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఉపాధి హామీ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను జీవి ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయ పంటల స్టాల్స్‌ను సందర్శించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడలకు బలం మందు తాగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జీవి ఆంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, ఏడిఏ రవికుమార్, రాష్ట్ర ఎంఎస్ఎంఇ అభివఅద్ధి బోర్డు డైరెక్టర్ ఆర్.జగ్గారావు, తహశీల్దార్ ఎ.నళిని, ఎంపీడీవో ఎ.ఉమాదేవి, గ్రామ సర్పంచ్ జి.శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు వి.హనుమయ్య, టి.బాలయ్య, అధ్యక్షులు ఆర్.మురళి, జి.వీరాంజనేయులు, ఐ.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతిభను వైకల్యం అడ్డుకోలేదు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రతిభను వైకల్యం అడ్డుకోలేదని సత్తెనపల్లి మండల విద్యాశాఖ అధికారి-1 ఎ.శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వెంగళరెడ్డి నగర్ ఎంపీపీఎస్ పాఠశాల పరిధిలో గల భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారుజ ఈసందర్భంగా ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతులను ప్రోత్సహించి వారి అభివఅద్ధికి ప్రతి ఒక్కరు కఅషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక ప్రేమాభిమానాలు చూపించాలన్నారు. ఇటీవల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడంతో ఆ పోటీల్లోని విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు శివజ్యోతి, ఐఈఆర్‌పీ విజయకుమారి, ప్రత్యేక అవసరాల విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

వృద్ధాశ్రమానిక స్థలం కేటాయించండి

ప్రజాశక్తి - దాచేపల్లి

మాతా పితా వృద్ధాశ్రమానికి స్దలం కేటాయించాలని గోశాల నిర్వాహకులు పి.పిచ్చయ్య, మాజీ ఎంపిపి ఎ.నవకుమార్ బుధవారం నగరపంచాయితీ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ సానుకూలంగా స్పందించి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెత్తానని అన్నారు.

సాంప్రదాయ పంటలపై అవగాహన

సాంప్రదాయ పంటల ద్వారా అధిక లాబాలు గడించవచ్చని గురజాల మార్కెట్ యార్డు ఛైర్మన్ బి.భారతి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం రైతన్న మీ కోసం కార్యక్రమంలో రైతు సేవా కేంద్రంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటిగా మారడం కోసం పంచసూత్రాలు అవలంబించాలని తెలిపారు. ఈ కార్యాక్రమంలో డిప్యూటి తహశీల్దార్ బ్రహ్మయ్య,వ్యవసాయ అధికార వెంకటేష్, ప్రకృతి వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

14 వరకు దరఖాస్తుల పొడిగింపు

ప్రజాశక్తి - బెల్లంకొండ

పీఎం ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కొరకు దరఖాస్తు గడువును ప్రభుత్వం ఈనెల 14వ తేదీ వరకు పొడిగించినట్లు హౌసింగ్ ఏఈ జోగారావు బుధవారంతెలిపారు. నూతన గఅహ నిర్మాణ కోసం దరఖాస్తుదారులు మండల కార్యాలయంలో గాని గ్రామ సచివాలయం లో గాని దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.సొంత ఇల్లు లేని పేద కుటుంబాలకు పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం చేయనున్నారని తెలిపారు

వికలాంగులకు అండగా చట్టాలు : జడ్జి ప్రశాంత్

ప్రజాశక్తి - దుర్గి

దివ్యాంగులకు చట్టాలు అండగా ఉన్నాయి. అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ పి.ప్రశాంత్. అంతర్జాతీయ మానసిక దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండల న్యాయ సేవ కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో గల సూర్యకిరణ్ దివ్యాంగుల పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు బుధవారం నిర్వహించాచు. జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల సమాజం ఎంతో బాధ్యతా యుతంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జనార్ధన పాల్గొన్నారు.

అన్నప్రసాదం వితరణలో పాల్గొన్న తులసి ధర్మచరణ్,

దీక్షాపరులకు అన్నప్రసాదం వితరణ

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక గోరంట్ల గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో మాల ధరించిన అయ్యప్పలు, శివ స్వాములు, భవానీలకు బుధవారం గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్, ఆయన కుమారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సద్ది కార్యక్రమంలో తులసి ధర్మ చరణ్, కంచర్ల ఆంజనేయులు పాల్గొన్నారు. సందర్భంగా తులసి ధర్మ చరణ్, ఆంజనేయులు చేతుల మీదుగా దీక్షా స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కూరాకుల రాజేష్, పోరుమాళ్ళ కిరణ్ నాయుడు, పోరుమాల అశోక్, గోపి, చిల్లర చంటి, కావాటి నరేష్, చిల్లర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపర ఎస్ఐగా ప్రసాద్

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర స్టేషన్ ఎస్ఐగా ఎన్.సి.ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన పి.కోటేశ్వరరావు బదిలీ కావడంతో పాత గుంటూరు పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై కొల్లిపర పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు.

వైకల్యం విజయానికి అడ్డు కాదు

అంగవైకల్యం విజయాలకు అడ్డు కాదని మండల విద్యాశాఖ అధికారిని 2 కె.ఝూన్సీలత అన్నారు. బుధవారం కొల్లిపరలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.బాలకృష్ణ, మృత్యుంజయరావు డి.సురేష్‌బాబు, సుగుణ కుమారి, శేషారత్నం. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న టిడిపి నేతలు

ఐదో వార్డులో పర్యటించిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఐటి మరియుఎలక్ట్రానిక్స్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో బుధవారం సాయంత్రం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి ఐదో వార్డు అంజిరెడ్డి కాలనీలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకునేందుకు పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కఅషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి దారా దాసు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, మంగళగిరి మార్కెట్ యార్డు డైరెక్టర్లు ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ దుబాయ్ మస్తాన్, 5వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు వేసుపోగు ప్రుధ్వి, వేంకటేష్, నాయకులు, అద్దంకి మురళి,షేక్ నాగులు మిరా, ఫజిల్, విమల్, తురక దుర్గారావు, మున్నంగి సంజివ రెడ్డి బి.శ్రీనివాస్ రెడ్డి, తాడి బోయిన గోపి, గోలి శౌరి, గణేష్, కాటాబత్తిని నిర్మల, పుష్పాంజలి, బుడ్డా రవి, తదితరులు పాల్గొన్నారు.

12న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - పొన్నూరు

ఈనెల 12వ తేదీన స్థానిక వెలగా నాగేశ్వరరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్న కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ వెలగా నాగ కళ్యాణి బుధవారం తెలిపారు. ఈ మేళాను జయప్రదం చేయాలని ఆమె కోరారు.

రోడ్డుపై మురుగు నీరు.. పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఆ రోడ్డులో నిత్యం మురుగునీరు పారుతున్నా సచివాలయ అధికారులు పట్టించుకోరా అని స్థానికులు వాపోతున్నారు. ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం, కొలను కొండ సరిహద్దు ప్రాంతంలోని జడ్పీ రోడ్డుపై దుర్గంధం వెదజల్లుతూ, రోడ్లపై వాహనాలు వెళ్ళేటప్పుడు నడిచే పాదచారుల పై మురుగునీరు చింది పడుతుంది. రోజుల తరబడి మురుగునీరు నిల్వ ఉండి, దోమలు తిష్ట వేసుకొని మురుగునీరు పారుదల లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే నాధుడే లేడని పట్టించుకునే నాధుడే లేడని ప్రజలు వాపోతున్నారు. ఒకవైపున

రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

చిన్నారులు చదివే ప్రైవేట్ స్కూల్ పిల్లలకు దోమలు కుట్టి, అనారోగ్యం పాలయ్యే పరిస్థితి నెలకొంది. తక్షణం గ్రామ సచివాలయ అధికారులు స్పందించాలని ప్రజలు పాల్గొన్నారు.

రోగులకు చేస్తున్న సేవలు అభినందనీయం : మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి

మంత్రి లోకేష్‌ను కలిసిన డాక్టర్ అనూష

రోగులకు మీరందించే సేవలు ఎంతో అభినందనీయం అంటూ మానవ వనరులు, ఐటీ, విద్య శాఖల మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ డాక్టర్ అనూషను ప్రశంసించారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి గణపతనగర్‌లోని ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ పరుచూరి అనూష తన తండ్రి నరసింహా మూర్తితో కలిసి మంగళవారం సాయంత్రం ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు (నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్) ఎన్క్వాస్ సర్టిఫికెట్, శుభ్రతను పాటించడంలో స్వచ్ఛాంధ్ర లో భాగంగా ఉత్తమ స్వచ్ఛ ఆసుపత్రి అవార్డులు సొంతమయ్యాయని తెలిపారు. త్వరలోనే ఆరోగ్య కేంద్రాన్ని కచ్చితంగా సందర్శిస్తానని మంత్రి తెలిపారని డాక్టర్ అనూష పేర్కొన్నారు.

మహిళలతో మాట్లాడున్న మంత్రి మనోహర్

మహిళా సాధికారతకు పెద్దపీట

ప్రజాశక్తి - తెనాలి

సంక్షేమంతో పాటు మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కొత్తపేటలోని మెప్మా కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళల కుట్టు శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వసక్తితో ఎదిగేందుకు శిక్షణ అవసరమన్నారు. సొసైటీ నిర్వాహకులు బొజ్జ సంధ్యారాణి మహిళలకు శిక్షణ ఇస్తారని, శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంధ్యారాణి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఫైకస్ పార్క్ పనులు పరిశీలించిన మంత్రి

స్థానిక వివిఎస్ఆర్ అండ్ ఎన్ వి ఆర్ కళాశాల రోడ్డులో ఫైకస్ పార్క్ అభివృద్ధి పనులను మంత్రి మనోహర్ పరిశీలించారు. చినరావూరు సత్యనారాయణ లేక్ పార్క్ లో ఇటీవల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. స్థానిక శివాజీ చౌక్ లో పర్యటించి శానిటేషన్ పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ జె.రామఅప్పలనాయుడు, ఎంఇ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రైతులకు బాసటగా కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - కొల్లిపర

ప్రకృతి విపత్తుల సమయంలో కోటమి ప్రభుత్వం రైతులకు బాసరగా నిలుస్తుందని మండల ప్రత్యేక అధికారి ఎ.ఎ. కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం కొలిపర్ మండలంలోని మున్నంగి రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం - అన్నదాత సుఖీభ, విజయవంత కార్యక్రమం నిర్వహించారు. డాట్ సెంటర్ సైంటిస్ట్ ఎం. మనోజ్, మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ఏపీఎస్పీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలో ఆధునికరించిన ఏపీఎస్పీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఏపీఎస్పీ కమాండెంట్ కె.నరేష్ బాబు హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు అసోసియేషన్ అధ్యక్షుడు తాటి కృష్ణారావు నాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఆశీర్వాదం, అసోసియేషన్ కార్యదర్శి వీకే గోవర్ధనరావు, అసోసియేషన్ నాయకులు గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, ని,పావనరావు, ఎం.ఎస్.కె.శ్రీధర్, ఎస్.ఎస్.రెడ్డి, నాంచారయ్య, భాస్కర్‌రెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు, రంగారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యాదాత ప్రకాశరావుకు నివాళి

ప్రజాశక్తి తెనాలి

విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన విద్యాదాత ప్రకాశరావు చిరస్మరణీయులని పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల కృతి చెందిన నెహ్రూ నికేతన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డి.వి.ప్రకాశరావు సంస్మరణ సభ బోసు రోడ్డులోని విద్యాసంస్థల ఆవరణలో కుటుంబ సభ్యులు బుధవారం నిర్వహించారు. పలువురు ప్రముఖులు పాల్గొని ప్రకాశరావు చిత్రపటానికి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రకాశరావు సతీమణి రంగ లక్ష్మి, కుమారులు మురళీకాంత్ దాసరి, డాక్టర్ డి.వెంకట్ మనోజ్ బాబి, డి.వెంకటరాజేష్ నాని, గీతా కాంత్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ళ ఉమామహేశ్వర్, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, వైకుంఠపురం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ కె.సాయిబాబు, సినీ నటుడు వేమూరి విజయ భాస్కర్, బేబీ సావిత్రి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.కైలాష్ బాబు, డాక్టర్ పి.భాస్కరరావు, కె.పుల్లారావు, విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వండి

ప్రజాశక్తి - తుళ్లూరు

పంటలపై మోతాదుకు మించి రసాయనిక ఎరువులు, పురుగు మందులను వినియోగించవద్దని, ప్రకృతి వ్యవసాయంకు ప్రాధాన్యత నివ్వాలని ఆర్ ఎ ఆర్ ఎస్ లాం శాస్త్రవేత్త డాక్టర్ ఆశాజ్యోతి, మండల వ్యవసాయాధికారి పి.సంధ్యారాణి రైతులను కోరారు. మండలంలోని హరిశ్చంద్రపురం, వడ్డమాను,పెదపరిమి గ్రామాల్లో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమంలో వారు మాట్లాడారు. శనగ పంటలో ఎండు తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.వేసవి దుక్కుల్లో భూమిని ఖాళీగా ఉంచకుండా పచ్చి రొట్టె పంటలను వేసుకోవాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, విఎఎలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న రైతులు

రైతుల ఆందోళన

ప్రజాశక్తి - మంగళగిరి

రైతుల భూములను చేజిక్కించుకునే లక్ష్యంతో నకిలీ దస్తావేజులు సృష్టించడం, ఫోర్జరీ సంతకాలు చేయించడం వంటి తీవ్రమైన అక్రమాలకు జలీల్ అనే వ్యక్తి పాల్పడుతున్నాడని రైతులు వాపోయారు. బుధవారం రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పొన్నెకంటి నరసింహారావు, పొన్నెకంటి శివన్నారాయణ, పొన్నెకంటి కొండలరావు, పొన్నెకంటి శ్రీనివాసరావు, యార్లగడ్డ అంకినీడు ప్రసాద్, యార్లగడ్డ సాంబశివరావు, పొన్నెకంటి వెంకట్రావు, అన్నవరపు ప్రభాకర్, ఆకురాతి శ్రీనివాసరావు, ముసునూరి సుహాస్, ఉడత శ్రీనివాసరావు, పొదిలి మరియదాసు, నందం చిన్న, తదితరులు ఉన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి

ఎస్‌సి, ఎస్‌టి కేసు విచారణ

ప్రజాశక్తి - తాడికొండ

మాజీ ఏఎస్ఐ టి.పోలరాజుకు చెందిన మదర్ తెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ ట్రైనింగ్ సెంటరును నవంబర్ 26న యర్రంశెట్టిరవి, అద్దంకి శ్రీకృష్ణ, ఈడే మురళీకృష్ణ కూల్చివేశారు. పోలరాజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటంతో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు అయింది. ఈ నేపథ్యంలో బుధవారం ఘటన స్థలానికి డీఎస్పీ చేరుకొని బాధితుడు పోలరాజు, కాపలాదారు కాకి సుజాత ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులను విచారణ నిమిత్తం డీఎస్పీ ఆఫీసుకు హాజరుకావాలని తెలిపారు. అలాగే మల్లెం వెంకటలక్ష్మికి చెందిన రేకుల షెడ్డును కూల్చిన ఘటనలో అద్దంకి శ్రీకృష్ణను సైతం స్టేసన్‌కు పిలిచి విచారిస్తామన్నారు. డీఎస్పీ వెంట తాడికొండ సిఐ కె.వాసు ఉన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి దుగ్గిరాల

స్థానిక రైలు పేటలో బోసు బొమ్మ సెంటర్ నుండి రైల్వే స్టేషన్‌కి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ప్రారంభించారు. బ్రిటిష్ వారి హయాంలో వేసిన రోడ్డు కఅంగి పోవటం వలన రైల్వే స్టేషన్‌కి వెళ్లే ప్రయాణికులు పసుపు కోట్లకు వెళ్లే కార్మికులు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం కురిస్తే పాదాచారులు సైతం వెళ్లలేని పరిస్థితి మంత్రి నారా లోకేష్ సహకారంతో 60 లక్షల రూపాయలు నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ ఎదురుగా పంచాయితీ నిధులతో 25 అడుగుల వెడల్పు గల ఈ సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.

గ్రామ సభకు విశేష స్పందన

మండలంలోని గొడవర్రు గ్రామంలో బుధవారం జరిగిన గ్రామసభకు ప్రజల నుండి విశేష స్పందన లభించినది. సభకు హాజరైన ప్రత్యేక అధికారి జవహర్లాల్ నెహ్రూ మాట్లాడుతూ భూమి మీద హక్కు పత్రం ఓనర్ షిప్ కార్డు ఇవ్వడానికే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇల్లు స్థలాలు కొలిచి ప్రజలకు 9(2) నోటీసులు జారీ చేశారు. నోటీసులలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవలసిందిగా కోరారు ఏడు రోజులలోపు సిబ్బంది సవరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విశ్వనాథపల్లి ఉమాదేవి ఎంపీటీసీ విశ్వనాథపల్లి శివకుమార్ గ్రామ కార్యదర్శి శివశంకర్ రావు మరియు సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఐఐసి ఉత్తమ ఇన్నోవేషన్స్‌లో కిట్స్‌కు మొదటి స్థానం

ప్రజాశక్తి-గుంటూరు

ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 2న జరిగిన ఐఐసి 2025 రీజినల్ మీట్‌లో కిట్స్ కాలేజి ఐటి ఫైనల్ ఇయర్ విద్యార్థులు జె.మల్లిఖార్జున రావు, పి.నితిన్, పి.నాగబాబు, ఆర్.గౌరీ నికిల్, మెంటార్ డాక్టర్ ఎం.పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ప్రదర్శించిన అగ్రి డ్రోన్ ప్రోకు మొదటి బహుమతి లభించింది. ఈ సందర్భంగా బుధవారం ఆయా విద్యార్థులను కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు అభినం దించారు. చైర్మన్ మాట్లాడుతూ కళాశాలలో స్ట్రాంగ్ ఇన్నోవేషన్ ఎకో సిస్టం ఉన్నదని వివరించారు. అదే విధంగా ఎన్ఐఆర్ఎఫ్‌లో కళాశాలకు 151 - 300 బ్యాండ్ ర్యాంకు ఉందని తెలియజేశారు. ప్రతి విద్యార్థికి కొత్త ఆలోచన చేయడానికి, ప్రయోగాలు చేపట్టడానికి, సృజనాత్మకతను అభివృద్ధి చేసుకోవటానికి పూర్తిస్థాయిలో ప్రోత్సాహం అందిస్తున్నామని వివరించారు. సెక్రటరీ కోయ శేఖర్ మాట్లాడుతూ ఇన్నోవేషన్స్ ఈ తరానికి అత్యంత శక్తివంతమైన ఆయుధం అని వివరించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు మాట్లాడుతూ ఈకాలంలో కొత్త ఆలోచనలు మాత్రమే భవిష్యత్తును నిర్మించగలవని అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కాలేజి డైరెక్టర్ డాక్టర్ హరిబాబు, ఐటి హెచ్‌ఓడి ఎం.ఎస్.ఎస్.సాయి ఉన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న కాలేజి చైర్మన్

నైపుణ్యం పెంపొందించుకోవాలి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

నైపుణ్యం పెంపొందించుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపరచు కోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా పిలుపునిచ్చారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రాముస్లిం కళాశాల ప్రాంగణంలో జాబ్‌మేళా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, శాసన సభ్యులు నసీర్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవకాశాలు ఉన్నాయని, వాటిని అంది పుచ్చుకోవాలని అన్నారు. ఉపాధి ఎక్కడ లభించినా వెళ్ళుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వేతనం తక్కువ అని వెనుకంజ వద్దని, ఆసంస్థ కు అవసరమైన నైపుణ్యం పెంచుకోవడం వలన ఉన్నత అవకాశాలు వస్తాయని చెప్పారు. రాష్ట్ర నైపుణ్య అభివద్ధి సంస్థ యువత కోసం అనేక జాబ్ మేళాలను నిర్వహిస్తుందని, యువత వినియోగించుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ యువత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి కొండా సంజీవరావు, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

రూ.29.71 కోట్లతో అభివృద్ధి పనులు

జిఎంసి స్థాయి సంఘం ఆమోదం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో సుమారు రూ.29.71 కోట్లతో పలు డివిజన్లలో అభివృద్ధి పనులను నిర్వహించటానికి స్థాయిసంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘ అధ్యక్షులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. బుధవారం స్థాయి సంఘం సమావేశం మేయర్ అధ్యక్షతన నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నిర్వహించారు. పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. సమావేశంలో నగరంలోని ఆయా డివిజన్లకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు ప్రతిపాదించిన 84 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయిసంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులతో విపులంగా చర్చించి ఆమోదం తెలిపారు. మేయర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు నగరంలో కుల మత పార్టీలకు అతీతంగా, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నగరంలోని పలు డివిజన్లలో రోడ్లు, డ్రైన్లు, తాగు నీటి పైపులైన్లు, గ్రీనరి అభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు, కార్పొరేటర్లు ప్రతి పాదించిన పలు అభివృద్ధి పనులపై చర్చించి ఆమోదించామన్నారు. నగరంలో పార్కులు, జంక్షన్లు, సి.సి కెమెరాల ఏర్పాటుకు ఆమోదించామన్నారు. ఆభివృద్ధి పనులు నిర్వహించటానికి ఆమోదించడమే కాక, చాలా పనులు నిర్వహించటానికి శంకుస్థాపనలు చేస్తున్నామని తెలియచేశారు. సదరు అభివృద్ధి పనులు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల క్షేత్రస్థాయి పర్యటనలలో గుర్తించిన సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ల వారీగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనుల నిర్మాణాలకు ఆమోదం తెలిపామన్నారు. సమావేశంలో స్థాయిసంఘ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వరరావు, దాసరి లక్ష్మీదుర్గ, ముప్పవరపు భారతి, నూకవరపు బాలాజీ, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ కోవెలమూడి రవీంద్ర

జొన్నలగడ్డలో 'రైతన్నా మీకోసం'

ప్రజాశక్తి-గుంటూరు

రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా గుంటూరు రూరల్ మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ లంక వజ్రశ్రీ, ఎంపీడీవో, వ్యవసాయ విశ్వవిద్యాలయం, లామ్ ఫారం శాస్త్రవేత్తల సారథ్యంలో రైతులకు, అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో స్థానిక వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో ఐదు కార్యాచరణ విధానాలను చెప్పడం జరిగినది.నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు గురించి రైతులకు వివరించారు. గ్రామంలో వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందని రైతులు అధికారులు చర్చించారు. రబీలో పండించే పెసర, మినుము, సెనగ పంటలపై యాజమాన్య చర్యలు వివరంగా తెలిపారు. తదుపరి జొన్నలగడ్డ గ్రామ రైతులు గుంటూరు రూరల్ మండల స్పెషల్ ఆఫీసర్‌కు టార్పాలిన్, సిర్పాలీన్ పట్టాలు కావాలని అలానే వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రోటవేటర్లు, తైవాన్స్ స్ప్రేయర్లు కావాలని అడిగారు. దీనిపై స్పెషల్ ఆఫీసర్ స్పందించి మీ సమస్యలను పై అధికారుల దష్టికి తీసుకువెళతామని చెప్పారు. అనంతరం తూర్పుగోదావరిలో జరుగుతున్న ముఖ్యమంత్రి పర్యటన ప్రత్యక్ష ప్రసారం రైతులు వీక్షించారు. రైతులకు రాయితీపై శనగ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ గ్రామ సర్పంచ్ మబ్బు శిరీష, గ్రామ ఉపసర్పంచ్ నామ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

రేషన్ దుకాణాల్లో సిసి కెమెరాలు అవసరం : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో రేషన్ పంపిణీ వ్యవస్థలో జరుగుతున్న అనేక అవకతవకలను గుర్తిస్తూ, వాటి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కలెక్టర్ తమిమా అన్సారీయాకు బుధవారం వినతిపత్రం అందజేశారు. కొంత మంది డీలర్లు రెండో తేదీనే దుకాణాల్లో రేషన్ ఇవ్వడం లేదన్నారు. రేషన్ బియ్యం ఇవ్వకుండా డబ్బులు మాత్రమే తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. వినియోగదారులకు అనుకూలంగా లేని దుకాణాలను మార్చాలన్నారు. వైసిపి హయంలో ఉన్న డీలర్లు ఇప్పటికీ కొనసాగుతూ అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజా పంపిణి సక్రమంగా జరగకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న 11 రేషన్ దుకాణాలపై చర్యలు తీసుకున్నారని తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు రేషన్ పంపిణిలో అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. రేషన్ దుకాణాల్లో అక్రమాలను నిరోధించేందుకు వీలుగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వీటిని ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు అనుసంధానం చేయాలన్నారు.

జిజిహెచ్ ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) గుంటూరులో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా పలువురిని సన్మానించారు. పారా ఒలింపిక్స్‌లో పాల్గొని తన ప్రతిభను నిలబెట్టుకున్న జిజిహెచ్ స్టాఫ్ నర్స్ విజయ్‌ని, అలాగే వీల్‌చైర్ వాలీబాల్ మరియు క్రికెట్ క్రీడల్లో రాణిస్తున్న జిజిహెచ్ సిబ్బందిని సత్కరించారు. స్టాఫ్ నర్స్‌గా విధులు నిర్వహిస్తూనే వివిధ క్యాడర్‌లలో సమర్థవంతంగా సేవలు అందిస్తున్న సిబ్బందిని సూపరిండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ సన్మానించారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన సిబ్బందికి అన్ని విధాలుగా ప్రోత్సాహం, సహాయం అందించ డానికి ఆసుపత్రి యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు. సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ బి.వి. రావు, ఆర్.ఎం.ఓ డాక్టర్ శ్రీదేవి, నర్సింగ్ సూపరింటెండెంట్ మాధురి, గంగమ్మ మరియు జిజిహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గల్లా మాధవి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కోటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ హాజరయ్యారు. క్రీడల పోటీల్లో ఉత్సాహంగా వికలాంగులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో గల్లా మాధవి మాట్లాడుతూ వికలాంగులు గొప్ప స్ఫూర్తి ప్రదాతలని, సమాజంలో ఎవరికీ తీసిపోరని అన్నారు. వారి పట్ల సమా జానికి బాధ్యత ఉందని అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యా, ఉపాధి అవకాశాల్లోను, క్రీడారంగంలోను రాణించాలన్నారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎందరో దివ్యాంగులు ప్రపంచంలోనే అత్యంత ప్రతిభావంతులుగా, మోటివేటర్లుగా ఉన్నారని చెప్పారు. దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకుల డి.దుర్గాభాయి మాట్లాడుతూ ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను దివ్యాంగులు అందిపుచ్చు కునే విధంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంఘాల అధ్యక్షులు కొల్లగాని శ్రీనివాసరావు, జయరాజ్ పాల్గొన్నారు.

స్కిట్ ప్రదర్శిస్తున్న దివ్యాంగ కళా కారులు

భవిత స్కూలులో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గుంటూరు బ్రాడీపేట 2వ లైన్‌లోని భవిత స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ మాట్లాడుతూ పిల్లలకు థామస్ ఆల్వా ఎడిసన్ గురించి వివరించారు. వైకల్యం అనేది శరీరానికి సంబంధించినదేనని దాని వలన భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం రాదని పిల్లలను పోత్సహించారు. కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ కట్టా కాళిదాసు, సమ్మిళిత విద్య కో ఆర్డినేటర్ ఎన్.శ్రీనివాసరావు, రిసోర్స్ పర్సన్ సువర్ణలత, హెడ్‌మాస్టర్ ఎమ్ .డి . అస్సన్ బేగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సయ్యద్ జియావుద్దీన్

ఆర్‌విఆర్ జెసిలో వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు: ఆధునిక వైద్య సాంకేతికత వికలాంగుల జీవన ప్రమాణాల పెరుగుదలతో కీలకపాత్ర పోషిస్తుందని ప్రసిద్ధ ఆర్థోపెడిక్ డాక్టర్ ఎస్.అమర్నాథ్ అన్నారు. డిసెంబర్ 3న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆర్‌విఆర్ జెసిలోని కళాశాల సిడిఎపి సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి డాక్టర్ ఎస్. అమర్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అమర్నాథ్ మాట్లాడుతూ వికలాంగుల ప్రతిభను వెలికితీసి, వారిని సమాజంలో సుస్థిర స్థానం కల్పించటంలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరం అన్నారు. వారికి మెరుగైన జీవనోపాధి, అనుకూల వాతావరణం అందించేందుకు యువత ఆవిష్కరణాత్మక ఆలోచలను చేయాలని సూచించారు. సమానత్వమే సమాజానికి బలమని, ప్రతి రంగంలో వికలాంగులను భాగస్వామ్యం చేసినప్పుడు మాత్రమే సమాగ్ర సామాజిక పురోగతి సాధ్యం అవుతుందని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి ద్వారా వికలాంగులకు కొత్త అవకాశాలు చేరువయ్యాయని, వారిని మరింత శక్తివంతంగా మార్చే కార్యక్రమాలకు యువత నాంది పలకాలని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, కన్వీనర్ డాక్టర్ సి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

డాక్టర్ అమర్నాథ్‌ను సత్కరిస్తున్న సెక్రెటరీ, ప్రిన్సిపాల్